
ANDHRA PRADESH EDITION FRIDAY 5 MAY 2023 CHAITHANYA RATHAM




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## రైతన్నలకు ఎందుకు ఈ దుస్థితి ?

# పాలకుల శ్రద్ధకు ఇదే నిదర్శనం





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రపంచ బ్యాంకు అధ్యక్షునిగా నియమితులైన అజయ్ బంగాకు హృదయపూర్వక అభినందనలు. అజయ్ బంగా అద్భుతమైన ఆలోచనలతో నిండి వుండే మార్పులు తీసుకు రాగలరు అని ఆకాంక్షిస్తున్నాను. అజయ్ బంగా నియామకం భారతదేశానికే గర్వకారణం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# నాయకుడు అంటే ...



**వైసీపీ మహిళా రైతుకు చంద్రబాబు సహాయం**

**వైసీపీని గెలిపించి తప్పుచేశానని విలపించిన మహిళా రైతు**

**ఆడబిడ్డ చదువుకోసమే సాయం చేశానన్న చంద్రబాబు**

**టిడిపి అధికారంలో వుంటే ఇంత కష్టం వచ్చేది కాదు**

**ఉంగుటూరు నియోజకవర్గంలో పంటపొలాలు పరిశీలన**

నాయకుడు అంటే కేవలం రాజకీయాలలో అధికారం అనుభవించే వాడే కాదు. అధికారంతో నిమిత్తం లేకుండా ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే వాడే అసలైన నాయకుడు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరోసారి ' నాయకుడు ' అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంలా నిలిచారు. అకాల వర్షానికి పంట మొత్తం కోల్పోయి రోడ్డున పడ్డ వైసీపీ కార్యకర్తకు చంద్రబాబు చేయూత నిచ్చిన వైనం అందర్నీ కదిలించివేసింది. వైసీపీ కి చెందిన మహిళా రైతు ప్రభావతి చంద్రబాబు ముందు తన ఆవేదన వెళ్లబోసుకుంది. ఆరుగాలం కష్టించి పండించిన పంట అంతా అకాల వర్షాలకు నాశనం అయిందని, ధాన్యం తడచి పోయిందని, రేపు తన కుమార్తెకు పరీక్ష వున్నదని, చేతిలో చిల్లిగవ్వ లేదని ప్రభావతి, చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ధాన్యం తడిచిపోయినా తమను పట్టించుకోలేదని ఆమె చెప్పారు. ఆ మహిళా రైతు కష్టాన్ని చూసి చలించిన చంద్రబాబు అక్కడికక్కడే రూ. 2.30 లక్షల ఆర్థిక సహాయం అందచేశారు. ఊహించని విధంగా చంద్రబాబు తనకు అక్కడికక్కడే సహాయం చేయటంతో ఆ మహిళా రైతుకు నోటివెంట మాట రాలేదు. వైసీపీ గెలుపుకోసం కృషిచేసి తాను తప్పు చేశానని ప్రభావతి కన్నీటి పర్యంతం III

**బీసీల దమ్మేంటో వచ్చే ఎన్నికల్లో జగన్‌కు చూపిద్దాం: కొల్లు రవీంద్ర** VI

**వ్యవస్థల్ని మేనేజ్ చేయడంలో జగన్ సిద్ధహస్తుడు: వర్ల రామయ్య** VIII



మీ మనవడిని నేను.
మీ చేతి కర్రలా వుంటా..

# మహిళల స్వయం ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ

## నారా లోకేష్ వెల్లడి



**మహిళల గొప్పతనం తెలిసేలా పాఠ్యాంశాలు**

**ఫ్యాన్ ఆపేస్తే మహిళలకు మంచి రోజులు వస్తాయి.**

**45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ హామీ ఏమయింది?**

**నిత్యవసర ధరలు, పన్నుల భారం తగ్గిస్తాం**

**మహిళలతో నారా లోకేష్ ముఖాముఖి**

టిడిపి అధికారంలోకి రాగానే మహిళల స్వయం ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. అన్ని రంగాల్లో మహిళల్ని ప్రోత్సహించే విధంగా ప్రోత్సహిస్తాం. సబ్సిడీ రుణాలు అందజేసి మహిళా పారిశ్రామిక వేత్తలుగా మారేందుకు సహకరిస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. మహిళల రక్షణ కు చట్టాలు మాత్రమే కాదు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల్ని గౌరవించడం చిన్నప్పటి నుండే నేర్పిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల గొప్పతనం, వారి కష్టం అందరికీ తెలిసేలా కేజీ నుండి పీజీ వరకూ ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం పాణ్యం నియోజకవర్గం బోల్లవరంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానం చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై పలువురు మహిళలు లోకేష్ ఎదుట IV



మా సారుకి ఎక్కడ ఏ పాడుపడిన శిలాఫలకం దొరికినా మళ్ళీ శంఖుస్థాపన చేసేస్తానంటున్నాడు.

# బాధ్యత లేని సిఎం రాష్ట్రానికి అవసరమా?

## చంద్రబాబు ధ్వజం

**జగన్‌ను నమ్ముకున్నందుకు రైతులు మరణశాసనం రాసుకుంటున్నారు.**

**రైతులకు న్యాయం జరిగేవరకూ టిడిపి అండగా వుంటుంది**

**బాధితుల పరామర్శకు సిఎం ఎందుకు రావటం లేదు?**

**గోనె సంచుల్లో కమిషన్‌లు కొట్టేసిన పందికొక్కులు ఎవరు?**

**పంట నష్టం వివరాలు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాలి**

**ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో చంద్రబాబు తొలిరోజు పర్యటన**



రైతులు స్మశానంలో ధాన్యం ఆరబెట్టుకోవటం జగన్ రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనం. బాధ్యత లేని III

చైతన్యరథం

# పాణ్యం నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 89వరోజు పాణ్యం అసెంబ్లీ నియోజవర్గంలో దుమ్మురేపింది. పాదయాత్ర పొడవునా అడుగడుగునా మహిళలు నీరాజనాలు పడుతూ యువనేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. రోడ్లవెంట యువనేత రాకకోసం మహిళలు, వృద్ధులు, యువకులు వేచిచూశారు. యువకులు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొడుతూ నినాదాలు చేశారు.





రేమడూరు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... పుసులూరు, బొల్లవరం, బస్తిపాడు, చినకొట్టాల మీదుగా పెదకొట్టాలకు చేరుకుంది. వాల్మీకి బోయలు, ఎస్సీలు, ఆయా గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. బొల్లవరంలో మహిళలతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకలు విన్నారు. బొల్లవరం శివార్లలో కౌలురైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.



ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పి యువనేత ముందుకు సాగారు. 89వరోజున యువనేత లోకేష్ 11.9 కి.మీ. నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1147.5 కి.మీ పూర్తిచేసుకొంది.





**యువనేత లోకేష్ ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

హంద్రినది నుండి పైపులైను వేసుకేంటో పీకేశారు

-దొన్నుపాటి తిమ్మారెడ్డి, పుసులూరు గ్రామం

సాగునీటి కోసం హంద్రినది నుండి పొలానికి రూ.1.5 లక్షలు ఖర్చు చేసి నాలుగేళ్ల క్రితం పైపులైను వేసుకున్నాం. పరమేశ్వరరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమణారెడ్డి, కమలాకర్ రెడ్డి అనే నలుగురి పొలాల గుండా పైపులైను వేసుకున్నా తర్వాత ఆ నలుగురు వైసీపీలోకి వెళ్లారు. నన్ను కూడా వైసీపీలోకి రమ్మన్నారు. నేను రానని చెప్పినందుకు పైపులైను అంతా తొలగించారు. మళ్లీ ఇప్పుడు వేయాలంటే రూ.3 లక్షలకు పైనే అవుతుంది. గ్రామాల్లో వైసీపీ నేతల అరాచకాలు తట్టుకునేవిగా లేవు.

నా భర్తపై తప్పుడు కేసులు పెట్టాలని చూశారు!

-పాతింటి లక్ష్మీ, రేమడూరు గ్రామం

మేము వాల్మీకీలం. నా భర్తను తప్పుడు కేసుల్లో ఇరికించాలని వైసీపీ నేతలు ప్రయత్నించారు. ఐదు నెలల క్రితం నా భర్తపై వైసీపీ నేతలు తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నించారు. మా పొలంలో జింక చనిపోయింది. చనిపోయిన జింకను నా భర్త తిన్నారని, పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఊర్లోకి వచ్చి గోల చేశారు. ఆ జింకను మేము తినలేదని ఎంత మొత్తుకున్నా వినలేదు. స్టేషన్ కు తీసుకుని వెళ్లారు. అవసరమైతే పొట్ట కోసుకుని చూసుకోండని, లేదంటే డాక్టర్ల దగ్గర టెస్టులు చేయించుకునేందుకైనా సిద్ధమని గట్టిగా చెప్పడంతో వదిలేశారు.









చైతన్యరథం

# పాణ్యం నియోజకవర్గంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్ నిర్మాణం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే పాణ్యం నియోజకవర్గంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం పాణ్యం నియోజకవర్గం పుసులూరు గ్రామ దళితులు యువనేతను లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గత ప్రభుత్వంలో అమలుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక రద్దుచేశారు. ఎస్సీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. చట్టసభల్లో అత్యున్నత పదవులు ఇవ్వాలి. కల్లూరు మండలంలో ఎస్సీ హాస్టల్ నిర్మించాలి. పాణ్యం నియోజకవర్గంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి. గ్రామంలో వాటర్ ట్యాంకు. ఎస్సీ కాలనీలో ప్రత్యేక వాటర్ పైప్ లైన్ ఏర్పాటుచేయాలి. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దుచేయడమేగాక. రూ.28,147కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి. దళితుల ఓట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్ అధికారంలోకి వచ్చాక మోసగించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. దళితులను లోక్ సభ, శాసనసభ స్పీకర్లను చేసిన ఘనత చంద్రబాబుది. రాజకీయంగా ప్రాధాన్యతనిస్తాం. పుసులూరు గ్రామంలో వాటర్ ట్యాంక్, వాటర్ లైన్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## అసంపూర్తిగా వున్న కమ్యూనిటీ హాళ్ళు పూర్తిచేస్తాం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక అసంపూర్తిగా నిలచిపోయిన కమ్యూనిటీ హాళ్లు పూర్తిచేసి, అవసరమైన చోట కొత్తవాటిని నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం పాణ్యం నియోజకవర్గం రేమడూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో బోయ వాల్మీకి కమ్యూనిటీ హాలు నిర్మించాలి. బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. చట్టసభల్లో బోయలకు అవకాశం ఇవ్వాలి. హంద్రీ నదిలో చెక్ డ్యామ్ కట్టి నీటికొరత తీర్చాలి. గ్రామంలో పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కల్పించాలి. రేమడూరు నుండి నాగలాపురం వరకు లింకు రోడ్డు. రేమడూరు నుండి కొంగనపాడు వరకు తారురోడ్డు వేయాలి. నాయకల్లు నుండి లద్దగిరి వరకు తారురోడ్డు వేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. టీడీపీ హయాంలో బోయలకు కమ్యూనిటీ హాళ్ల నిమిత్తం నిధులు, స్థలాలు ఇచ్చి నిర్మాణాలు చేపట్టాం.వైసిపి ప్రభుత్వం వచ్చాక వాటి పనులు నిలిపేసి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. బోయలను ఎస్టీల్లో చేర్చే అంశంపై సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా న్యాయం చేస్తాం. వైసీపీ పాలనలో గ్రామీణాభివృద్ధి పూర్తిగా పడకేసింది. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇంటర్నల్, లింకు రోడ్ల నిర్మాణం చేపడతామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## విత్తన మాఫియా పై ఉక్కుపాదం మోపుతాం

నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం పాణ్యం నియోజకవర్గం బొల్లవరం శివార్లలో పత్తిచేలోకి దిగిన యువనేత లోకేష్ అక్కడ మహిళారైతును కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళారైతు మల్లేశ్వరి మాట్లాడుతూ రెండెకరాల కౌలుకు తీసుకొని పత్తిపంట వేశాం. కల్తీ విత్తనాల బెడద ఎక్కువగా ఉంది, పంట చేతికొచ్చేవరకు నమ్మకం లేదు. కూలీఖర్చులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయి. గతఏడాది మొక్కజొన్న వేస్తే నష్టం వచ్చింది. నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరగడంతో భారంగా బతుకుబండి లాగుతున్నాం. ఇప్పటి పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి సాయం లేకపోతే వ్యవసాయం చేయడం కష్టమని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రైతుల సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఎన్నికల సమయంలో ఏదేదో చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెబుతూ ముద్దులు పెట్టిన జగన్, ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. వైసిపి నేతల కనుసన్నల్లోనే కల్తీవిత్తనాల మాఫియా నడుస్తోంది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేలా చర్యలు తీసుకుంటాం.నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గిస్తాం. ఒక్క సంవత్సరం ఓపికపట్టండి. రాబోయే చంద్రన్న ప్రభుత్వం రైతులు, కౌలురౌతులకు అండగా నిలస్తుంది అని లోకేష్ హామీ ఇచ్చారు.

## బొల్లవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారలోకి వచ్చిన వెంటనే బొల్లవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం పాణ్యం నియోజకవర్గం బొల్లవరం గ్రామస్తులు యువనేతను లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామానికి 180 మీటర్ల దూరంలో శ్మశానవాటిక ఉంది. నాలుగేళ్లుగా పంచాయతీవారు చెత్తను శ్మశానంలో డంప్ చేస్తున్నారు. శ్మశానానికి వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తోంది. ఈ విషయాన్ని పంచాయతీ, మండల అధికారులకు చెప్పినా ఫలితం శూన్యం. చెత్త వల్ల కాలుష్యం అధికమై గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యను పరిష్కరించాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. పోరాటాల పురిటగడ్డ బొల్లవరంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. ఉద్యమ వీరులకు నా జోహార్లు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి అందిస్తాం. జగన్మోహన్ రెడ్డి పాలనలో శ్మశానాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. వైసీపీ నాయకులు శ్మశానాలను కూడా వదలకుండా ఆక్రమిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రహరీగోడలు నిర్మించి శ్మశానాలు అక్రమణలకు గురికాకుండా చూస్తాం. చెత్త వేసేందుకు డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## పాత క్రాప్ ఇన్స్యూరెన్స్ విధానాన్ని పునరుద్ధరిస్తాం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే పాత క్రాప్ ఇన్సూరెన్స్ విధానాన్ని పునరుద్ధరించి, పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం బొల్లవరం శివారులో చంటిబిడ్డను కాడిమధ్య ఉయ్యాలలో వేసి, సేద్యం చేస్తున్న రైతును యువనేత లోకేష్ రైతును కలిశారు. అరక దున్నుతూ రైతన్న కష్టాలు తెలుసుకున్నారు. రైతు మౌలాలి మాట్లాడుతూ 3ఎకరాలు కౌలుకు తీసుకొని గతంలో మొక్కజొన్న వేశాను. రూ.80వేలు పెట్టుబడి అయితే, వచ్చిన పంట పెట్టుబడికి సరిపోయింది. మూడెకరాలకు రూ.60వేలు చేతడబ్బులు కట్టాను. పంట నష్టపోయినపుడు అరకొర పరిహారం వచ్చినా అది భూయజమానులే తీసుకుంటున్నారు. కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక మాలాంటి వారిని ఆదుకోండి అని విజ్ఞప్తి చేశారు. ఆ రైతు సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయంపై అవగాహనలేని ముఖ్యమంత్రి కారణంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అకాలవర్షాల కారణంగా పంటలు నష్టపోతే కనీసం పొలాలను పరిశీలించే నాధుడులేడు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కౌలురైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం తెస్తాం. పంట పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందజేస్తాం. ఒక్క ఏడాదిలో చంద్రన్న ప్రభుత్వం రాబోతోంది. మీ అందరి కష్టాలు తీరుస్తారు అని లోకేష్ భరోసా ఇచ్చారు.

# నాయకుడు అంటే ...



(మొదటి పేజ తరువాయి)

అయ్యారు. చంద్రబాబు చేసిన సాయానికి తాను వైసీపీ కండువాను తీసేసి తక్షణమే తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుంటానని ప్రభావతి వెల్లడించారు.

**నేను పార్టీలు చూడను .. చంద్రబాబు**

"సాయం చేసేప్పుడు నేను పార్టీలు చూడను. జూలపల్లి ప్రభావతి గతంలో వైసీపీ కోసం ప్రయత్నం చేసింది. అయినా ఆడబిడ్డ చదువుకోసం నేను సాయం చేశాను." అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఒక ప్రభుత్వం బాధ్యత గా ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం ఇలాగేనా వ్యవహరించేది. నిండా మునిగాను ఆదుకోండి అని ప్రభావతి అడిగింది. అని చెప్పారు. టీడీపీ అధికారం లో ఉండి ఉంటే ఇంత కష్టం ఉండేది కాదన్నారు. వర్షాలపై అలెర్ట్ చేసేందుకు ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. అసమర్థ దద్దమ్మ సీఎం ఉంటే పరిస్థితి ఇలాగే ఉంటుంది. నాడు హుద్ హూద్ వస్తే హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్ళాను. ఫ్లైట్ వెళ్లదు అంటే రోడ్డు మార్గం లో విశాఖ వెళ్ళాను. అది నా పట్టుదల. సీఎంగా నేడు జగన్ కు బాధ్యత లేదాఎందుకు రైతుల దగ్గరకు సీఎం రాలేదు. అని చంద్రబాబు ప్రశ్నించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ కొత్తగా పెట్టమా? ఏప్రిల్ మొదటి నుంచే ధాన్యం సేకరణ జరగాలి. కానీ జరగలేదు. రైతులకు గోనె సంచులు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఎందుకు?ఈ సీఎం ఒక్క పొలంలో అయినా దిగాడా? ఈ సీఎం సిగ్గులేకుండా 5 ఏళ్ల క్రితం మేం చేసిన వాటికి మళ్లీ శంకుస్థాపన చేస్తున్నారు అని చంద్రబాబు ధ్వజమెత్తారు. అకాలవర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికి చంద్రబాబు గురువారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్ళి ఉంగుటూరు నియోజకవర్గంలో రైతులను స్వయంగా పరామర్శించారు. రైతులంతా చందబాబు ను చూడగానే ఒక్కసారి కన్నీటి పర్యంతమై తమ బాధనంతా చెప్పుకున్నారు. తడిచిన ధాన్యాన్ని చంద్రబాబుకు చూపుతూ భోరున విలపించారు. ధాన్యం సేకరణకు సంచులు సైతం ఇవ్వలేదని రైతులు ఆరోపించారు.

# బాధ్యత లేని సిఎం రాష్ట్రానికి అవసరమా?

(మొదటి పేజ తరువాయి)

ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా? అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. జగన్ ని పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. జగన్ ని నమ్ముకున్నందుకు రైతులు మరణం శాసనం రాసుకుంటున్నారు. సీఎం వచ్చి రైతులను పరామర్శించాలి. ధాన్యం ఎప్పటిలోగా కొనుగోలు చేస్తారో నిర్దిష్టమైన సమాధానం చెప్పాలి. ప్రతి రైతుకు న్యాయం జరిగేవరకు టీడీపీ అండగా ఉంటుంది అని చంద్రబాబు వెల్లడించారు. ఉంగుటూరు, తాడేపల్లి గూడెం, తణుకు నియోజకవర్గాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను చంద్రబాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు చంద్రబాబు ఎదుట తాము పడుతున్న కష్టాలు వివరించి కన్నీటి పర్యంతం అయ్యారు. రైతుల కష్టాలు చూసి చలించిన చంద్రబాబు, వారికి తానున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు రైతుల నుద్దేశించి మాట్లాడుతూ అకాల వరదల కారణంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 70 శాతం ధాన్యం ఇంకా పొలాల్లో ఉంది. అసమర్ధ సీఎం వల్ల నిండా మునిగిపోయామని రైతులు వాపోతున్నారని చెప్పారు. జగన్ రెడ్డి అసమర్ధ పాలనతో రైతుల జీవితాల్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతుల కష్టాన్ని రైస్ మిల్లర్లు, దళారులు తోచుకుంటున్నారు. తరుగు, తేమ అంటూ డబ్బుల్లో కోత కోస్తున్నారని ఆరోపించారు. ఎకరాకు 60 బస్తాలు పండుతాయి. కానీ కేవలం 53 బస్తాలే కొంటారంటున్నారు. మరి మిగిలిన దాన్యం ఎవరు కొనాలి? నేను వస్తున్నాని తెలిసి ఇప్పుడు హడావుడి అధికారులు దాన్యం కొనుగోలు అంటూ డ్రామాలాడుతున్నారు. మరి మిగతా గ్రామాల్లో ధాన్యం పరిస్థితి ఏంటి? ఏప్రిల్ మెదటి వారంలోనే దాన్యం సేకరణ చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేదా? అని పశ్నించారు. వరద బాధితులను పరామర్శించేందుకు సీఎం ఎందుకు రావట్లేదు? రైతులు కష్టాల్లో ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు? అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**చినిగిపోయిన గోనె సంచులు ఇస్తారా?: చంద్రబాబు**

గోనె సంచులు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వాన్ని ఏమని చెప్పాలి. గోనె సంచుల్లో కమిషన్లు కొట్టేసిన పంది కొక్కులు ఎవరు? చినిగిపోయిన గోనె సంచులు ఇస్తారా? అని చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల పరిశీలన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఈ జిల్లాకు 2 కోట్ల గోనె సంచులు రావాలి. కానీ 20 లక్షల గోనె సంచులు మాత్రమే వచ్చాయి. మళ్లీ తుఫాను ఉందనే హెచ్చరికలు వస్తున్నాయి. రైతుల్ని ఎప్పుడు ఆదుకుంటారు అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. తమ సమస్యలు చెప్పుకున్న రైతులను ప్రభుత్వం బెదిరిస్తుంది. కరోనా కాలంలో సైతం పనిచేసి దేశానికి అన్నం పెట్టిన



రైతును కూడా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుంది. ఆ ధాన్యం అంతా ఎప్పుడు కొంటారు. అకాల వర్షాలపై రైతులను ఎందుకు అప్రమత్తం చెయ్యలేదు

. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ధాన్యం సేకరణ ప్రారంభం కావాలి. కానీ అవ్వలేదన్నారు. రైతులకు ఇచ్చే గోనె సంచులు కూడా ఇవ్వలేదు. చిరిగిపోయిన సంచులు ఇచ్చారు. ఒక రైతు తన సొంత డబ్బు రూ.25 వేలు లారీకి చెల్లిస్తే తప్ప ఆయన ధాన్యం మిల్లు స్వీకరించలేదు. మిల్లర్లు నూక వస్తుందని రూ.80 నుంచి రూ.140 రూపాయలు రైతు నుంచి తీసుకుంటున్నారు అని ఆరోపించారు. ఒకప్పుడు నచ్చిన విధంగా ధాన్యం తరలించే అవకాశం రైతులకు ఉండేది. నేడు ఆ విధానాన్ని తీసేశారు. మిల్లుల దగ్గర వెయిట్ చేయాల్సి వస్తే దానికీ పెనాల్టీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతుకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ. 30 వేలు నష్టపోతున్నాడు. తన నియోజకవర్గంలో ఉండే రైతుల గురించి పట్టించుకోని సివిల్ సప్లై మంత్రి ఎందుకు? అని విమర్శించారు. రైతులు కష్టాలకు భయపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు. పోరాడుదాం. పోరాడితే పోయేది ఏమీ లేదు అని పిలుపునిచ్చారు. నేను పర్యటనకు వస్తాను అని చెప్పి లారీలు తెచ్చి ధాన్యం తరలించే ప్రయత్నం చేశారు. నేను వస్తాను అని చెప్పి ఉంటే దువ్వలో కూడా ధాన్యం ముందే తరలించే వారు. సిఎం అమరావతిలో కూర్చుని ఏం చేస్తున్నాడు. రైతుకు ఇంత కష్టం వస్తే ఎందుకు కదలడం లేదు. రైతుల దగ్గరకు జగన్ రావాలి. వారి కష్టాలు చూడాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. భోగాపురానికి రెండో సారి ఫౌండేషన్ వేయాల్సిన అవసరం లేదు. ముందు మీరు రైతుల కష్టాలు చూడండి అని చంద్రబాబు పేర్కొన్నారు. నాడు ప్రజలు ఓట్లు వేసింది మీ అధికారులకు కాదు. మీకు. నాడు ఓట్లు వేయించుకుని ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు అంటూ ధ్వజమెత్తారు. బస్తాకు రూ. 1530 రూపాయలు మద్దతు ధర ఇచ్చి తీరాలి. గోనె సంచులు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వాన్ని ఏమని చెప్పాలి. గోనె సంచుల్లో కమిషన్లు కొట్టేసిన పంది కొక్కులు ఎవరు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జిల్లాకు 2 కోట్ల గోనె సంచులు రావాలి. కానీ 20 లక్షల గోనె సంచులు మాత్రమే వచ్చాయని చెప్పారు. ధాన్యం అమ్మే రైతులకు డబ్బులు ఇవ్వకపోగా...వారినే ఎదురు డబ్బులు కట్టమని అడుతున్నారు. రైతులు గళం ఎత్తితే వారిపైనా కేసులు పెడుతున్నారు. భయపడాల్సిన అవసరం లేదు. నేడు అండగా ఉంటాను.

రైతుల సమస్యలు తీరే వరకు నేను ఇక్కడి నుంచి పోను అని చంద్రబాబు వెల్లడించారు. కొత్త కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. బస్తా ధాన్యానికి మద్దతు ధర గా రూ.1530 ఇవ్వాల్సిందే. రైతుల ధాన్యం చివరి బస్తా కొనేవరకు తెలుగు దేశం పార్టీ ఉంటుంది. ప్రభుత్వ మెడలు వంచి అయినా వీరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మొక్క జొన్న, పసుపు, వాణిజ్య పంటలకు జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి

. రైతులు తమకు జరిగిన నష్టం వీడియో తీసి మీడియాలో, సోషల్ మీడియాలో పెట్టండి. మీరు భయపడితే నాకు పెట్టండి అని చంద్రబాబు సూచించారు. ఈ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు,మంత్రులు ఎందుకు తిరగడం లేదు. ఈ సైకోలు ఏం చేస్తారు? కేసులు పెడతారు. భయపడతామా? అని ప్రశ్నించారు. మంత్రి సొంత నియోజకవర్గంలో గోనె సంచుల కోసం రైతుల ఆందోళన చేయుటం సిగ్గుచేటు. దీనికి ఏం సమాధానం చెపుతారన్నారు. రైతుల్లో ఎంతో బాధ ఆవేదన ఉంది. ఇంత సమస్య ఉన్నా సిఎం కనీసం ఒక్క ప్రకటన చేయరు. ఈ ప్రభుత్వాన్ని దోషులుగా ప్రజా కోర్టులో నిలబెడదాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# మహిళల స్వయం ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులే మహిళల్ని అసెంబ్లీ సాక్షిగా అవమానపరుస్తున్నారు. అందుకే మహిళలపై దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. మా అమ్మని అసెంబ్లీ సాక్షిగా అవమానించారు. లోకేష్ కి చీర, గాజులు పంపుతాం అని మహిళల్ని అవమానించే విధంగా మంత్రి రోజా మాట్లాడారు అని లోకేష్ చెప్పారు. ఫ్యాన్ ఆరోగ్యానికి హానికరం. ఫ్యాన్ ఆపేస్తే మహిళలకు మంచి రోజులు వస్తాయి. దిశ చట్టం పెద్ద మోసం. అసలు చట్టమే లేకుండా స్టేషన్లు ప్రారంభించారన్నారు. విద్యా వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు ఫెయిల్ అయ్యాయి. టిడిపి హయాంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో భాగంగా ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించాం. జగన్ పాలనలో ఫీజులు నేరుగా తల్లుల ఖాతాలో వేస్తాం అని చెప్పి చెల్లించడం లేదు. జగన్ విద్యా దీవెన, వసతి దీవెన వలన తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కాలేజీలకు బకాయి పడ్డ ఫీజులు అన్ని సింగిల్ సెటిల్మెంట్ చేసి విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇప్పిస్తాం అని వెల్లడించారు. జగన్ సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మోసం చేశాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. మందుపై వచ్చే ఆదాయం తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చాడు. జే బ్రాండ్ లిక్కర్ తయారు చేసి మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. జే బ్రాండ్ లిక్కర్ విషం కంటే ప్రమాదం. డబ్బు పిచ్చితో ప్రజల



ప్రాణాలు తీస్తున్నాడు జగన్. ఆ మద్యం తాగితే పైకి పోవడం ఖాయమన్నారు. అమ్మ ఒడి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తాం అని జగన్ మోసం చేసాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామని జగన్ హామీ ఇచ్చాడు. ఇప్పుడు ఆ ఊసే లేదు అని విమర్శించారు. జగన్ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికి ఒక కారణం పెట్రోల్, డీజిల్ ధరలు. దేశంలోనే అత్యధిక పెట్రోల్, డీజిల్ ధరలు ఏపి లో ఉన్నాయి. జగన్ బాదుడే బాదుడుకి ప్రజలు అల్లాడుతున్నారు. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు పెంచారు. ఆర్టీసి ఛార్జీలు 3 సార్లు పెంచారు. ఇంటి పన్ను పెంచారు. చెత్త పన్ను వేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ పై పన్ను తగ్గించి ధరలు తగ్గేలా చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారం తగ్గిస్తాం అని నారా లోకేష్ హామీ ఇచ్చారు. డ్వాక్రా వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. వడ్డీ లేని రుణాలు ఇస్తాం అని మోసం చేశారు. ఆఖరికి మీరు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ.2500 కోట్లు కూడా జగన్ ప్రభుత్వం కొట్టేసింది అని విమర్శించారు. మంగళగిరి లో మహిళలకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చాం. అక్కడితో ఆగకుండా ఒక మార్కెట్ లింకేజ్ చేసాం అని లోకేష్ వివరించారు.

## యుద్ధప్రాతిపదికన సాగు, త్రాగునీటి ప్రాజెక్టులు పూర్తి

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక సాగు, తాగు నీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం చిన్నకొట్టాల గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలు వినంవించారు. మా గ్రామంలో 1500మంది జనాభా ఉన్నారు. తాగు, సాగు నీటి సమస్య అత్యధికంగా ఉంది. మా గ్రామంలోని చెరువు నిండితే తప్ప మాకు నీరు దొరికే పరిస్థితి లేదు. వేసవిలో వాటర్ ట్యాంకర్ తో నీళ్లు కొనుక్కునే దుస్థితి నెలకొంది. మా గ్రామంలోని చిన్నతిప్పరాయని రిజర్వాయర్ నిర్మిస్తే ఉపయోగంగా ఉంటుంది.రిజర్వాయర్ నిర్మాణం వల్ల మా గ్రామంతో పాటు చుట్టుపక్కల 5 గ్రామాల సమస్య తీరుతుంది. మీరు అధికారంలోకి వచ్చాక మాకు నీటి సమస్యకు పరిష్కారం చూపాలి అనిప్ ఆరు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో రాయలసీమ ప్రజలకు గుక్కెడు నీరు దొరకడం కష్టతరంగా మారింది. ఒక్క ఛాన్స్ ఇస్తే సమస్యలు తీరుతాయని ఆశపడిన ప్రజలకు మరిన్ని సమస్యలు పెరిగాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తిచేసి సాగు, తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## పందిపాడు గ్రామంలో నీటి సౌకర్యం కల్పిస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే పందిపాడు గ్రామంలో నీటి సదుపాయాన్ని కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం పాణ్యం నియోజకవర్గం పందిపాడు గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. 2019 ఎన్నికల్లో మా గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చుతామని హామీ ఇచ్చారు. తాగునీటి సదుపాయం కల్పించి, ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. మా గ్రామాన్ని 2021లో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విలీనం చేశారు. కానీ నేటికీ తాగునీటి సదుపాయం కల్పించలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు తాగునీటి సమస్యను పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గుక్కెడు నీరందక ప్రజలు అల్లాడుతున్నారు. ఓట్ల కోసం ఇష్టమొచ్చినట్లు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక గాలికొదిలేశారు. విలీనం గ్రామాల్లో సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆయా కార్పొరేషన్లదే. కేవలం పన్నుల కోసమే పరిసర గ్రామాలను కలిపేసి, తర్వాత వదిలివేయడం దుర్మార్గం. ఆస్తివిలువ ఆధారిత ఇంటి పన్ను, చెత్తపన్ను, నీటి పన్ను అంటూ రకరకాల పన్నులతో నడ్డివిరుస్తున్నారు అని లోకేష్ విమర్శించారు.

## గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం

### నారా లోకేష్ హామీ

గ్రామీణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం పాణ్యం నియోజకవర్గం పెద్దకొట్టాల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. మాగ్రామ రైతులు నకిలీ పత్తివిత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేయండి. గ్రామంలో ముస్లిం శ్మశాన వాటికను అభివృద్ధి చేయండి. ఊరిమధ్యలో ఎండిపోయిన బావి కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి.పెద్దకొట్టాలలో శిథిలావస్థకు చేరిన స్కూలు స్థానంలో కొత్తది నిర్మించండి. గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నకిలీ విత్తనాల మాఫియా కారణంగా లక్షలాది రైతులు తీవ్రంగా నష్టపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చాక విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. నకిలీవిత్తనాలతో రైతులు నష్టపోతే సంబంధిత కంపెనీలనుంచి నష్టపరిహారాన్ని ఇప్పిస్తాం. పెదకొట్టాల గ్రామంలో ముస్లిం శ్మశాన వాటిక, స్కూలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.





# జర్మనీలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు




తెలుగు సినీరంగంలో ధ్రువతారగా వెలుగొంది, రాజకీయంలో తిరుగులేని నాయకుడుగా, అశేష ప్రజల మనస్సులో ఆరాధ్యదైవంగా నిలిచిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ నగరంలో మే 20 తేదీన ఎన్నారై టీడీపీ జర్మనీ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరుగామన్నాయి. తెలుగుదేశం పార్టీ జర్మనీ విభాగం 2018 నుంచి ప్రతి సంవత్సరం తారకరాముని జన్మదిన వేడుకలను జర్మనీలో నివసిస్తున్న తెలుగు వారితో మినీ మహానాడుగా ఘనంగా జరుపుకుంటారు. ఈసారి కూడా శతజయంతిని మునుపెన్నడూ లేని విధంగా జరపాలి అని తెలుగుదేశం జర్మనీ విభాగపు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నిర్ణయించారు. రాబోయే సంవత్సరంలో ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీకి తమ వంతు సహాయంగా ఎలా ఉపయోగపడాలో తీర్మానాల ద్వారా చర్చించనున్నారు. తెలుగుదేశం పార్టీ




ముఖ్యనాయకులు ఈ కార్యక్రమానికి హాజరయి తమ సందేశాలను పంచుకుంటారు అని కమిటీ సభ్యులు తెలిపారు. జర్మనీలో నివసిస్తున్న ప్రతి తెలుగువాడు మినీ మహానాడుకి హాజరయి ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించవలసినదిగా కమిటీ కోరింది.

# మంత్రి రోజాకు సుధాకరరెడ్డి సవాల్

**- టీడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి సవాల్**



గయ్యాళి గంపలా మాట్లాడుతున్న మంత్రి రోజా దమ్ముంటే నగరి క్లాక్ టవర్ సెంటర్లో చర్చకు రావాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి సవాలు విసిరారు. జగన్ వద్ద మార్కులు కొట్టేయాలని ఆమె చంద్రబాబు, లోకేష్‌లపై నిత్యం అవాకులు చెవాకులు పేలుతోందని విమర్శించారు. పేరు కోసం తమిళ సినిమా హీరో రజనీ కాంత్ మీద కూడా పరుష వ్యాఖ్యలు చేసిందని చెప్పారు. రోజా గతం మరచి పోయి రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబుకు సవాళ్లు విసరడం విడ్డూరంగా ఉందని చెప్పారు. మాజీ ఎంపీ శివప్రసాద్ ఆమెను సినిమా రంగానికి ఆపై చంద్రబాబుకు పరిచయం చేసిన విషయం అందరికీ తెలుసని చెప్పారు. చంద్రబాబు ఆమెకు రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్ష పదవితో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే టిక్కెట్టు కూడా ఇచ్చారని తెలిపారు. తన ఎదుగుదలకు దోహదం చేసిన చంద్రబాబును తూలనాడటం తిన్నింటి వాసాలు లెక్కించిన చందంగా ఉందన్నారు. తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నగరి ప్రజలకు ఆమె చేసింది ఏమీ లేదన్నారు. తన భర్త,సోదరులను అడ్డం పెట్టుకొని అవినీతి సొమ్ము గడించి కోట్ల ఆస్తులు గడించిందని ఆరోపించారు. ఎర్రచందనం స్మగ్లర్లు, ఇసుక మాఫియాతో చేతులు కలిపి కోట్లు కూడ బెట్టిందని విమర్శించారు. ఆమెకు నగరి, మదనపల్లి, పీలేరు, బెంగళూరు తమిళనాడులో కోట్ల విలువ చేసే బినామీ ఆస్తులు ఉన్నాయన్నారు. నగరి నియోజక వర్గంలో మాజీ మంత్రి రెడ్డివారి చెంగా రెడ్డి వేయించిన రోడ్లు, గాలి ముద్దుకృష్ణమ నాయుడు చేసిన అభివృద్ధి తప్ప ఆమె చేసింది ఏమీ లేదన్నారు. రోజా ఏపిఐఐసి చైర్ పర్సన్‌గా, పర్యాటక శాఖా మంత్రిగా జిల్లాలో ఒక మంచి పని చేయలేదన్నారు. రోజాకు దమ్ముంటే నగరి క్లాక్ టవర్ సెంటర్లో తనతో చర్చకు రావాలని సవాలు విసిరారు. ఆమె అవినీతి చిట్టా విప్పి నోటికి తాళం వేస్తానని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



విజయవాడలోని బాలోత్సవ భవన్లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సదస్సు లో ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామానికి చెందిన గోలి వసంత్ కుమార్‌ను జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా ఇతర సర్పంచుల అందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబూ రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా కే.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంకర మారుతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సుధాకర్, జిల్లా కార్యదర్శిగా మురళీకృష్ణ ఎన్నుకున్న సర్పంచులు ఎన్నికైయ్యారు. నూతన కమిటీ వారికి రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు నియమక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల హక్కులను కాలరాస్తూ, వారిని ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేస్తోందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు పంపిన నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తన సొంత అవసరాలకు వాడుకుంటుంది. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడుస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇంతకన్నా ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అయిన విషయం ఏముంటుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచ్ వ్యవస్థ కన్నా కూడా సచివాలయ కన్వీనర్లకు, వాలంటీర్లకు, గృహ సారథులకు ఎక్కువ అధికారాలిస్తుందని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మా సర్పంచ్లు నిధులు, విధులు, అధికారాలు లేక ఉత్సవ విగ్రహాలు లాగా మిగిలిపోతున్నారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వాన్ని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని లక్ష్మీ ముత్యాలరావులు అన్నారు. ఈ సందర్భంగా వసంత్ కుమార్, మారుతి మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని ఉమ్మడి కృష్ణా జిల్లా సర్పంచుల సంఘంలో అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాజేంద్రప్రసాద్‌కి, లక్ష్మీ ముత్యాల రావులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, ఈ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ల నిధులు విధులు అధికారాలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేస్తుందని, అలాగే మా గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించి తన సొంత అవసరాలకు వాడుకుంటుందని వాటిపై అలుపెరగని పోరాటం చేస్తామని వసంత కుమార్, మారుతి అన్నారు.



**గత నెల 24వ తేదీ నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బ తిన్న అన్ని పంటలను వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ఎం.అర్.ఓకు వినతి పత్రం సమర్పించిన మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్**

# వల్లభనేని వంశీ బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు



కృష్ణా జిల్లా, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు సామాజిక మాధ్యమాల ద్వారా తనను బెదిరిస్తున్నారంటూ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగేలా అసభ్యకరంగా పోస్టులు పెట్టడం, ప్రాణహాని కల్గించేలా భయపెట్టడం చేస్తున్నారంటూ ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు, రాచేటి రూతమ్మ, ఓలుపల్లి రంగా, వెలగపల్లి ప్రదీప్లు ద్వేషపూరితంగా, నేర పూర్వకంగా వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి, యార్లగడ్డ సూచిత్ర, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ నాయకురాలు, వడ్డీ వాసవి, స్థానిక నాయకులతో కలిసి హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్లోనూ, వ్యక్తిగతంగా మంగలగిరిలోని డీజీపీ కార్యాలయంలోనూ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించినట్లు కల్యాణి తెలిపారు.

# బీసీల దమ్మేంటో వచ్చే ఎన్నికల్లో జగన్‌కి చూపిద్దాం: కొల్లు రవీంద్ర



**రాష్ట్రంలో జగన్ రెడ్డి సైకో పాలన మితిమీరుతోంది**
**యుగానికో రాక్షసుడు పుడతాడనేది.. జగన్ రెడ్డిని చూస్తే నిజమనిపిస్తోంది**
**43వేల కోట్ల స్కాములు చేసిన జగన్ రెడ్డి.. నేడు బీద అరుపులు అరుస్తున్నాడు**
**మంత్రులు అలీబాబా 40 దొంగల్లా రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు**
**అవసరమైతే పస్తులుంటాం గానీ.. జగన్ రెడ్డికి బీసీలు తలొంచరని నిరూపిద్దాం**
**బీసీల దమ్మేంటో.. బీసీల దెబ్బ ఎలా ఉంటుందో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి చూపిద్దాం**
**దూదేకుల-నూర్‌బాషా, వాల్మీకి బోయ, అరికటిక, ఎంబీసీ నేతల శిక్షణా కార్యక్రమంలో కొల్లు రవీంద్ర**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక విప్లవమైతే.. బీసీలకు రాజ్యాధికారం కల్పించడం, సామాజికంగా, ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీసీల చరిత్ర రాయాలనుకుంటే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ఆ తర్వాత అనేంతలా బీసీలను అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన దూదేకుల-నూర్‌బాషా, బోయ వాల్మీకి, అరికటిక, ఎంబీసీ నేతల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గతంలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన బీసీలకు ఎన్టీఆర్ చొరవ తీసుకుని రాజకీయ అవకాశాలు కల్పించారు. స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్లు కల్పించారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచి గ్రామస్థాయిలో రాజకీయ అవకాశాలు కల్పించారు. ఇప్పుడు కూడా తక్కువ జనాభా కలిగిన కులాలకు సైతం రాజకీయ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సాధికార సమితులను ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో బీసీలు రాజకీయాల్లోకి రావాలని, తాము అభివృద్ధి చెందడమే కాకుండా సమాజాభివృద్ధిలోనూ బీసీలు భాగస్వాములుగా ఉండాలని భావిస్తున్నారని తెలిపారు. ప్రతి సాధికార సభ్యుడూ గ్రామస్థాయిలో సమస్యల్ని గుర్తించాలి. జగన్ రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలి. సాధికార సభ్యులు ఇచ్చే సమాచారంతోనే జిల్లా స్థాయిలో మేనిఫెస్టో రూపొందించి, సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి మార్గదర్శకాలు రూపొందించేలా చంద్రబాబు గారిని ఒప్పిస్తాను. పదవులు తీసుకున్న వారంతా ప్రజల్లోకి వెళ్లినపుడు ఎవరూ సిఫార్సు చేయాల్సిన అవసరం లేకుండానే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు వస్తాయని తెలిపారు.

రాష్ట్రంలో సైకోని మించిన పాలన జగన్ రెడ్డి చేస్తున్నాడు. యుగానికో రాక్షసుడు వస్తాడంటే ఏమో అనుకున్నాం. జగన్ రెడ్డిని చూశాక నిజమే అనిపిస్తోంది. అధికారం కోసం సొంత బాబాయిని చంపేశారు. తొలుత చంద్రబాబు చేయించారన్నారు. తర్వాత అక్రమ సంబంధం అన్నారు. కూతురు చంపిందన్నారు. ఆస్తుల కారణంగానే అన్నారు. వివేకా హత్యపై జగన్ రెడ్డి చేసిన అరాచకాలతో సీరియల్ తీస్తే పదేళ్లైనా నడుస్తూనే ఉంటుందని చమత్కరించారు. ధర్మానికి విరుద్ధంగా నడిచేవారిని ప్రకృతి క్షమించదని వివేకా హత్య, కోడికత్తి లాంటి కేసుల్లో జగన్ రెడ్డి అవస్థలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. 43వేల కోట్ల కుంభకోణం కేసులో బెయిల్‌పై ఉన్న వ్యక్తికి రాష్ట్రాన్ని అప్పగించి దాని దుష్ఫలితాలు అనుభవిస్తున్నాం. అలాంటి వ్యక్తి ఇప్పుడు నాకు పేపర్లు లేవు, ఛానళ్లు లేవు, నేను బీదవాడిని అంటూ బీద అరుపులు అరుస్తున్నాడు. సాక్షి పేపర్, ఛానల్, సండూర్ పవర్, భారతి సిమెంట్స్ ఎవరివో జగన్ రెడ్డే సమాధానం చెప్పాలి. దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం ఉన్న రాష్ట్రం.. ప్రతి రోజూ అప్పులు చేస్తేనే జీతాలివ్వలేని దుస్థితి హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ రెడ్డి హోల్ సేల్ గా దోచుకుంటుంటే వారి మంత్రులు అలీబాబా 40 దొంగల మాదిరిగా రాష్ట్రాన్ని పీక్కుతింటున్నారు. కేబినెట్లోని బీసీ మంత్రులు తమ పదవులు, తమ దోపిడీ కోసం జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్నారు. బీసీలు ఆత్మాభిమానం కలిగిన వారు. అవసరమైతే పస్తులుంటారే తప్ప.. తలవంచరు. బీసీలు ఆది నుండీ తెలుగుదేశం పార్టీతోనే ఉంటున్నారు. ఆ విషయం తెలిసే.. బీసీలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నాడు. చదువుకుంటే అభివృద్ధి చెందుతారనే భయంతో బీసీలకు చదువులు దూరం చేస్తున్నాడు. విదేశాల్లో చదువుకునే అవకాశాల్ని నాశనం చేశాడు. అసెంబ్లీలో ప్రశ్నిస్తున్నారన్న కక్షతో అచ్చెన్నాయుడిపై, మండలిలో ప్రశ్నిస్తున్నారనే కక్షతో యనమల రామకృష్ణుడిపై తప్పుడు కేసులు పెట్టారు. గౌరవంగా బ్రతికే నాపై కూడా తప్పుడు కేసు పెట్టి జైల్లో పెట్టారు. ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డిని చీల్చి చెండాడుతున్నాడన్న కక్షతో 68 సంవత్సరాలున్న అయ్యన్నపై రేప్ కేసు పెట్టారు. 26 మందిని హత్య చేశారు. 650 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. 2500 మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. బీసీల్లోని అన్ని కులాలను ఏకం చేసేందుకే సాధికార కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. అన్ని కులాల స్థితిగతుల్ని తెలుసుకుందాం. అధికారంలోకి వచ్చాక ఆయా కులాలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేద్దాం. బీసీలకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పురోగతి సాధిద్దాం. బాబుని గెలిపించుకుందాం.. బంగారు భవిష్యత్తును సాధించుకుందాం. కష్టబడేవారికి న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటా అన్నారు.



పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. బీసీలకు అండగా ఉండేది కూడా తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ రెడ్డి వచ్చాక బీసీలను అణగదొక్కడం తప్ప చేసిందేమీ లేదు. నిధుల్లేవు, విధుల్లేవు, రాజకీయ అవకాశాలూ లేవు. అన్నింటినీ సొంత వారికి కట్టబెట్టి బీసీలను ఉద్ధరించాను అంటూ దగాతో కూడిన రాజకీయం చేస్తున్న జగన్ రెడ్డికి బీసీలంతా ఏకమై బుద్ధి చెప్పాలన్నారు.

కోనేరు సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తి అనే విధానం ప్రస్తుతం జగన్ రెడ్డి నాశనం చేశాడు. ఎన్నికలు అంటే నెంబర్ గేమ్. గెలిచిన వాడిదే రాజ్యం. జగన్ రెడ్డి చేసే అరాచకాలు వచ్చే ఎన్నికల్లో మరింత ఎక్కువగా ఉండబోతున్నాయి. ఓటర్ జాబితాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. లేకుంటే ఈ రోజు ఉన్న ఓటు రేపు ఉంటుందో లేదో కూడా తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.

తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ప్రస్తుతం రాజకీయ ప్రచారం మొత్తం నడుస్తోంది. గతంలో మీడియా ప్రతినిధులు రావడం, జరిగినది ఎప్పటికో పేపర్లోనో, ఛానళ్లోనో ప్రచురించేవారు. అది ప్రజల్లోకి కూడా అంతగా చేరేది కాదు. కానీ ప్రస్తుతం మనం ఏం చేస్తున్నామో మనమే చెప్పుకునే అవకాశం వచ్చింది. అరచేతిలో ఉన్న సెల్ ఫోన్ అతిపెద్ద సాధనం. దాన్ని సక్రమంగా వినియోగించుకుంటే మనమే కింగ్స్. జగన్ రెడ్డి చేసిన అన్యాయాన్ని, అరాచకాన్ని, ద్రోహాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిద్దాం. సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా సమాజాన్ని చైతన్యపరుద్దాం అన్నారు.

హెచ్.ఆర్.డి. సభ్యుడు ఎస్.పి.సాహెబ్ మాట్లాడుతూ సంక్షేమం పేరుతో జగన్ రెడ్డి అంకెల గారడీ చేయడం తప్ప.. సంక్షేమం రాష్ట్రంలో ఎక్కడుంది? ఒక కుటుంబానికి సంవత్సరానికి రూ.10 వేలు చేతిలో పెట్టి నిత్యావసర వస్తువుల దరలు పెంచి, పన్నులు పెంచి ఏటా లక్షకు పైగా లాగేస్తున్నాడు. ఇదేనా సంక్షేమం? పనిముట్లు అందించి, సబ్సిడీలు అందించి, స్వయం ఉపాధి కల్పించి సొంత కాళ్లపై నిలబడేలా చేస్తేనే వారు, వారి పిల్లలు భవిష్యత్తులో మెరుగైన జీవనం సాగిస్తారు. అలా కాకుండా డబ్బులు పంచాను అదే సంక్షేమం అనడం ఏ విధమైన సంక్షేమం అవుతుందో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

కార్యక్రమంలో నూర్ భాషా సాధికార సమితి కన్వీనర్ సుభాన్ సాహెబ్, వాల్మీకి బోయ సాధికార సమితి కన్వీనర్ పూల నాగరాజు, ఎంబిసి సాధికార సమితి కన్వీనర్ పెంద్ర రమేష్, అరికటిక సాధికార సమితి కన్వీనర్ నలీష్ కుమార్, నాలుగు సాధికార సమితుల కో-ఆర్డినేటర్ దేవళ్ల మల్లికార్జున, మాజీ ఐపీఎస్ షేక్ షా వలి, అనంతపురం మాజీ జెడ్పీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత చమన్ సాహెబ్ సతీమని, మాజీ ఎంపీపీ రజియ బీ సహా పలువురు బీసీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ: ఆలపాటి

ఏపీలో అరాచకం రాజ్యమేలుతుందని, గంజాయికి ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే చెల్లిందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర, తూర్పు నియోజకవర్గ ఇంఛార్జి నసీర్ అహ్మద్, నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితర టీడీపీ నేతలు అరోపించారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు చాలా దారుణంగా ఉన్నాయని, వ్యవస్థలన్ని పూర్తిగా భ్రష్టుపట్టి పోయాయన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు, పరిశ్రమలు లేక యువత భవిత నిర్వీర్యమైందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల్లో సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందన్నారు. గత నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆలపాటి రాజా మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రతిపక్ష పార్టీలపై మాత్రమే పోలీసులను ఉపయోగిస్తున్నారని , సహజ వనరుల దోపిడిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు.

జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధమని చెప్పి అధికారంలోకి వచ్చాక తన సొంత జే బ్రాండ్లను ప్రజలకు అమ్మి డబ్బు దోచుకుంటున్నారని, మాదక ద్రవ్యాల విషయంలో సెంట్రల్ నివేదిక ప్రకారం మొదటి స్థానంలో ఉండటం చూస్తే ఆవేదన కలుగుతుందన్నారు. యువత మత్తు బానిసలుగా మారి హత్యలు, మానబంగాలు, దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో పథకాలు పెంచుకుంటూ పోతున్నాము అని చెప్పే జగన్ గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగాన్ని పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ స్థానం దేశంలో అట్టడుగు స్థానంలో ఉండటం సిగ్గుచేటు. మార్గదర్శిపై అక్రమ ప్రణాళికలు సిద్ధం చేసి ఇబ్బందులు పెడుతున్నారు. మార్గదర్శి మీద ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా సుమోటోగా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని వైసీపీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని శ్రావణ్ కుమార్ ధ్వజమెత్తారు.



పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ తాను అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్య నిషేదం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక మద్యం రేట్లు పెంచడం కాక జే బ్రాండ్స్ పేరుతో పేదల రక్తాన్ని తాగుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు గంజాయిని పెంచి ప్రోత్సహిస్తూ యువత భవిష్యత్ ను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.

తూర్పు నియోజకవర్గ ఇంఛార్జి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారపార్టీ నాయకులు అక్రమ గంజాయి, మట్కా గుట్కా హత్య లాంటి కేసుల్లో అరెస్ట్ కావడం చూస్తుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎలావున్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడవడం చేతగాక గంజాయి, మద్యం, హత్యలు, దోపిడీలు, పరిశ్రమల తరలింపు, అక్రమాలు, దౌర్జన్యాలలో అరితేరారన్నారు.

నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కిన సీఎం జగన్ యువతని నట్టేట ముంచారని అన్నారు. తెదేపా హయాంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఏపీని చంద్రబాబు దేశంలోనే మొదటి స్థానంలో నిలిపితే వైసీపీ ప్రభుత్వం మాత్రం గంజాయి, హత్యలు, దోపిడిలు, అక్రమాలు, దౌర్జన్యాల్లో మొదటి స్థానంలో నిలిపారని ఎద్దేవా చేశారు. ఉంచారన్నారు. గంజాయి ఎగుమతుల్లో దేశంలో ఎపి మొదటి స్థానంలో ఉందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువత ఉద్యోగాలు, ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు తరిపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, మహంకాళి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి: మన్నవ మోహనకృష్ణ

2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ శ్రేణులకు సూచించారు. గురువారం నరసరావుపేట నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక యాప్‌లపై అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సానుభూతిపరుల ఓట్లను వైసీపీ నాయకులు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని, ఓటర్ వేరిఫికేషన్ కార్యక్రమాన్ని



ప్రతిఒక్కరూ పక్కగా నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కోడెల శివప్రసాద్ 75వ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే పోటీ చేసి గెలవాలి : జయనాగేశ్వరరెడ్డి

స్థానిక వైసిపి శాసన సభ్యులు చెన్నాకేశవరెడ్డిపై తమ యువనేత నారా లోకేష్ చేసిన వాఖ్యలపై పత్రికా సమావేశం నిర్వహించి లోకేష్ దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. చెన్నకేశవ రెడ్డి పై పోటీ చేయడానికి జయనాగేశ్వర రెడ్డి అయిన నేను చాలని లోకేష్ బాబు పోటీ చేసే అంత స్థాయి చెన్నాకేశవరెడ్డి కి లేదని గుర్తు చేశారు. ఇటీవల నారా లోకేష్ స్థానిక వైసిపి శాసన సభ్యులు చెన్నకేశవరెడ్డి పై చేసిన అవినీతి ఆరోపణలు నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. కడిమెట్ల పంచాయితలోని ఇండోమెంట్ పరిధిలోని రాళ్ళ గుట్ట భూమిలో గ్రావెల్ తవ్వి సొమ్ము చేసుకున్నది ఎవరు? అసలు ఇండోమెంట్ భూమిలో గ్రావెల్ త్రవ్వుకునే పర్మిషన్ ఎవరు ఇచ్చారు? ఎలా ఇచ్చారు? ఇలా



చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయని మండిపడ్డారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలన మరచి అవినీతిపై దృష్టి సారిస్తూ అన్ని వర్గాల వారితో పాటు యువతను కూడా విస్మరించి ఈరోజు వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. చెన్నకేశవ రెడ్డి పై యువనేత నారా లోకేష్ చేసిన భూ ఆరోపణలు నిజం కాకపోతే సాక్షాధారాలతో నిరూపించాలని పత్రికా ముఖంగా పేర్కొన్నారు.

## అకాల వర్షాలకు దయనీయంగా మారిన రైతన్న పరిస్థితి

అకాల వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్న ఉండటం బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి వ్యాఖ్యానించారు. సత్తెనపల్లి నియోజకవర్గం కండ్లకుంట, తురకపాలెం, దేచవరం గ్రామాల్లో పర్యటించిన ఆయన దెబ్బతిన్న



పంటలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు సేకరించారు. రైతులకు పరిహారం అందించడంలో జాప్యం తగదని, పరిహారం వెంటనే అందించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని టీడీపీ నేత నాగోతు శౌరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయాలపై దాడులు, ధ్వసంపై డీజీపీకి పిర్యాదు



దేవాలయాలపై దాడులు, హిందూ దేవతల ప్రతిమలు ధ్వసం చేయడంపై డీజీపీకి పిర్యాదు చేసిన తెదేపా బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్

మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయి. రాష్ట్ర చరిత్రలో దేవుళ్లపై.దేవాలయాలపై దాడులు ఎన్నడూ జరిగలేదన్నారు. ఇప్పటివరకు దేవాలయాలపై, హిందూ దేవతల ప్రతిమలపై 226 దాడులు జరిగాయని, హిందూ దేవాలయాలపై ఇన్ని దాడులు జరుగుతున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. హిందూ దేవాలయాలపై మొదటి దాడి జరిగినప్పుడే సరైన చర్యలు తీసుకుని ఉంటే మరిన్ని దాడులు జరిగేవి కావన్నారు. దాడులపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మౌనం వహించడం దాడి చేస్తున్న వారిని ప్రోత్సహించినట్లే ఉంది. దేవాలయాలపై దాడుల కారణంగా రాష్ట్రంలో లౌకికవాదం దెబ్బతినే అవకాశం ఉంది. ఇకనైనా దేవాలయాలపై దాడులు నిలుపుదల చేయకపోతే రాష్ట్రంలో మత విద్వేషాలు చెలరేగే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపధ్యంలో డీజీపీ కలుగజేసుకుని దేవాలయాలపై దాడులు నిలుపుదల చేయాలన్నారు. గత మూడున్నరేళ్లలో రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై జరిగిన దాడులపై సమగ్ర విచారణ చేయించాలి.రాష్ట్రంలో సామాజిక ప్రశాంతతకు విఘాతం కలుగకుండా అన్ని మత విశ్వాసాలు గౌరవించబడేలా చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు కాపాడంలో పోలీసులు కీలకపాత్ర వహించాలి.

# వ్యవస్థల్ని మేనేజ్ చేయడంలో జగన్ సిద్ధహస్తుడు: వర్ల రామయ్య

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ "గౌరవ జగన్మోహన్ రెడ్డి, మనరాష్ట్రముఖ్యమంత్రి 2004 సంవత్సరంలో వారినాన్నగారు ముఖ్యమంత్రి అవ్వకముందు పెద్దధనవంతులేమీ కాదు. పేద్దస్థితిమంతులేమీ కాదు. వీరికేమీ పెద్దపెద్ద బంగళాలు, పెద్దగా బ్యాంక్ బ్యాలెన్స్ లు లేవు. వీరి ఇన్ కంటాక్స్ ఒక లక్ష రూపాయలో 2లక్షలో కట్టేవారు ఏడాదికి. బిలో యావరేజ్ లో ఉండేవారు ఆర్థికంగా. అటువంటి వ్యక్తి సడన్‌గా, హఠాత్తుగా, అకస్మాత్తుగా వాళ్లనాన్న ముఖ్యమంత్రి అయ్యేప్పటికీ హి బికేమ్ వెరీరిచ్. ఎంతరిచ్ అయినా ఈనాడు భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన రాజకీయనాయకుడు ఆయన. ఈ జగన్మోహన్ రెడ్డి దేశంలోని ముఖ్యమంత్రులు అందరి లోకూడా అత్యంతధనవంతుడైన ముఖ్యమంత్రి, ఇది ఎలాసాధ్యమైంది అని నేను చాలా కాలంనుంచి అడుగుతున్నా, బట్ మన గౌరవ ముఖ్యమంత్రి నోరుతెరవరు, సమా ధానం చెప్పరు. ఆయన వ్యవస్థలు మేనేజ్ చేయడం, మేనిప్లేట్ చేయడంలో సిద్ధహస్తుడు. వాళ్లువ్యవస్థలు మేనిప్లేట్ చేస్తారని ఆయన ఎవరెవరి పేర్లో చెబుతాడు. అసలుసిసలైన మేనిప్లేటర్ మిస్టర్ జగన్మోహన్ రెడ్డి. కాకపోతే ఎలా అవుతుంది. షో మీ వన్ పర్సన్. భారతదేశంలో ఒక్కణ్ణి చూపించండి గౌరవ ముఖ్యమంత్రి. నేనేకాదు వర్లరామయ్య, పలానా వెంకయ్య, సుబ్బయ్య ఎల్లయ్యకూడా ఇలా సంపాదించుకున్నారు అని ఒక్కణ్ణి చూపించండి భారతదేశంలో. లేదు. ఎందుకంటే అది మీకేసాధ్యమైంది. హి విల్ మేనిప్లేట్ ఏజె న్సీస్, వ్యవస్థలు. భారతదేశంలో ఉన్న అధునాతమైన పరిపాలనా వ్యవస్థల్ని మీరు మేనేజ్ చేయగలరు. అందుకే సాధ్యమైంది మీకు...లేకపోతే ఎలా అవుతుంది? ఏ పర్సన్ హూ వాజ్ నథింగ్ ఇన్ 2004, హౌ హీ బికమ్ రిచెస్ట్ పర్సన్ ఇన్ ఇండియా? ఎలా అవుతారు? అందుకే నేను అంటున్నాను. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని మేనేజ్ చేయడంలో సిద్ధ హస్తుడు. ఆయనదగ్గర ఏటీమ్ ఆఫ్ లాబీయిస్ట్స్ వర్కింగ్ విత్ హిమ్. ఆఫ్ హిమ్. వారంతా అవసరాన్ని బట్టి లాబీయింగ్ చేస్తుంటారు. కాకపోతే ఇదిఎలా సాధ్యమైంది? కాదని చెప్పే ధైర్యముందా? ఇప్పటికీ కూడా మీ ఆస్తుల విలువ ఎలా పెరిగియాంటే సమాధానం చెప్పలేని ముఖ్యమంత్రిని మనం నాయకుడిగా రాష్ట్రఅధినేతగా పెట్టుకున్నామంటే రాష్ట్రప్రజలందరూ ఒకింత ఆలోచించాల్సిన అవసరంలేదా? మన ముఖ్యమంత్రి ఎటువంటివాడు అని ఒకప్రశ్న వేసుకోరా...5న్నరకోట్ల ఆంధ్రప్రజలు? ఎలా ఈస్థాయికి ఎదిగినాడు? రిచెస్ట్ చీఫ్ మినిస్టర్ స్థాయికి ఎలాఎదిగినాడు? మొన్నమొన్నటివరకు ఏమీలేని వ్యక్తి, ఈరోజు అన్నీఉన్నవ్యక్తిగా ఎలా ఎదిగాడని ప్రశ్న వేసుకోరా? జగన్మోహన్ రెడ్డిని మించిన మేనిప్లేటర్ మరొకరు లేరు. మీ బాబాయ్ హత్యకేసులో కుట్రదారుడు. అసలు నిందితుడు అవినాశ్ రెడ్డి అని తెలిసి, మీరు అతన్ని కాపాడుతున్నది నిజంకాదా? అడుగడుగునా సీబీఐని అడ్డుకుంటున్నది మీ అధికారం, మీ లాబీయింగ్ కాదా? వివేకాహత్యకేసులో అవినాశ్ రెడ్డి కాకుండా, సామాన్యుడు ఉండి ఉంటే సీబీఐ ఇలా తుంచేసి అలా లాక్కెళ్లేది. మీరుఎంత మేనిప్లేటర్ అనిచెప్పడానికి ఒకటేఒక ఉదాహరణ చెబుతాను. దయచేసి ప్రెస్ సోదరులారా మీరు, టీవీలో వ్యూయర్స్ కూడా నేను ఒక్కసారి దయచేసి వాచ్ చేయమని చెబుతున్నాను. ఆరోజున ది ఫేత్ ఫుల్ డే. 15వ తారీఖు తెల్లవారు జామున 2019లో వై.ఎస్. వివేకానందరెడ్డి, మన ముఖ్యమంత్రికి బాబాయ్, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి సొంతరక్తం పంచుకొని పుట్టినతమ్ముడు ఘోరాతి ఘోరంగా ఆయన ఇంట్లో పులివెందులలో హత్యచేయబడినాడు. ఎవిరీబడీ నోస్ ఇట్. ఇంటివాళ్లే చంపారు.. ఇంటిదొంగలపని ఇదని ఒకమహిళ, ఎవరినైతే అనుమానిస్తూ సీబీఐ ఒకణ్ణి తిరుపతిలో ఆ పరమేశ్వర్ రెడ్డి అనేఆయన్ని ఎంక్వైరీచేస్తుంటే, ఆసుపత్రిలో ఉన్నఆయన్ని విచారణ చేయడానికి వెళ్తే, ఎందుకయ్యా నామొగుడు చుట్టూ తిరుగుతారు, అసలు వాళ్లు ఇంటిదొంగ లే అంది. తేలిపోలా..జగన్మోహన్ రెడ్డి. హూకిల్డ్ యువర్ బాబాయ్? మీకుతెలియకుం డా ఇదంతా జరిగిందా? గుండెమీద చెయ్యివేసుకొని చెప్పండి. ఆరోజున ఎవ్రీఎవ్రీ ఇంచ్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎవ్రీ స్టెప్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వై.ఎస్.అవినాశ్ రెడ్డి ఎంపీ, బ్రదర్ ఆఫ్ మిస్టర్ జగన్మోహన్ రెడ్డి హానరబుల్ చీఫ్ మినిస్టర్, అతనే చేశాడు, అతనే చేయించాడు, అతనే కారకు డు, కుట్రదారుడు అతనే, అతన్ని అరెస్ట్ చేయాలి అని సీబీఐ గగ్గోలుపెడుతూఉంటే, అడుగ డుగునా అడ్డుకున్నది మీరుకాదా జగన్మోహన్ రెడ్డిగారు? అడుగడుగునా అడ్డుకున్నది మీరు కాదు? ఇదే నేను సీబీఐని అడుగుతున్నా, కొన్నివ్యవస్థల్ని నేనుప్రశ్నిస్తున్నా, ఇదే మరో వెంకయ్యో, పుల్లయ్యో మామూలువాడయితే ఎప్పుడో అట్లా తుంచేసి తీసుకెళ్లేవాళ్లు కా దా? నేను అడుగుతున్నా సమాధానంచెప్పండి. అదే జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి తమ్ముడుకాకుండా సామాన్యుడు అయితే, మామూలుపౌరుడు అయితే సీబీఐ అట్లా తుంచి తీసుకెళ్లిపోయేది కాదా? ఈపాటికి కేసు జడ్జిమెంట్ కూడా అయ్యేదేమో? అంటే మనచట్టాలు మీలాంటి వ్యక్తులు ఉండటంవల్ల, కొంతమందికి చుట్టాలుగా మారతాయ అండి. చట్టాలు కొం తమందికి చుట్టాలుగా మారతాయా? సమాధానంచెప్పాలని చెప్పికూడా నేను ముఖ్యమంత్రి ని, మీరే. ఐఫీల్ యు ఆర్ ది మేనిప్లేటర్. మీవల్లే అవినాశ్ రెడ్డి అరెస్ట్ కాబడలేదు? మీ వల్లే అడుగడుగునా అవినాశ్ రెడ్డి అరెస్ట్ డిలే అవుతోంది. అదే మామూలువాడు అయితే ఊరుకుం టారా అండీ? అందుకని యాక్టివ్ వ్యవస్థలు అన్నింటికీ నేను విజ్ఞప్తిచేస్తున్నా, ఇటువంటి మేనిప్లేటర్స్ ను వదలొద్దు అని విజ్ఞప్తిచేస్తున్నా, దీనివల్ల వ్యవస్థలకు కూడా చెడ్డపేరు వస్తుం దని నేను గుర్తుచేస్తున్నా అని అన్నారు. సీబీఐ ఎందుకు అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి మీనమేషాలు లెక్కిస్తోంది? ఆయన ఫోన్ కాల్ సంభాషణల లిస్ట్ ఒక్కసారి చూడండి. ఒక్కసారి మీరుచూడండి. స్క్రీన్ మీదచూడండి. వై.ఎస్.అవినాశ్ రెడ్డి ఆ రైట్ సైడ్ న స్క్రీన్ మీద ఉన్నారు. (వివేకాహత్య తర్వాత అవినాశ్ రెడ్డి ఎవరితో ఎంతసేపు ఏసమయంలో ఫోన్లుమాట్లాడాడనే వివరాలతో కూడిన ఊహా చిత్రాన్ని విలేకరులకు ప్రదర్శించారు). ఆయన్ని ఏక్షణానైనా సీబీఐ అరెస్ట్ చేయడానికి సిద్ధంగా ఉంటే, ముఖ్యమంత్రిగారు తన చక్రాన్ని అడుగడుగునా అడ్డేస్తున్నారు. తన చక్రాన్ని అడ్డువేసి అరెస్ట్ కాకుండా ఆపుతున్నారు. రెండు నెలల క్రితం సీబీఐవారు ఒకప్రాముఖ్యత కలిగిన న్యాయస్థానంలో అఫిడవిట్ వేశారు. ఇంతవరకు అరెస్ట్ ఎందుకు కాలేదు?



ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? ఎందుకు డిలే అయ్యింది. మీరుకాదా కారణం. మీరుకాదా మేనిప్లేటర్? ఏవ్యవస్థను నేను పిన్ పాయింట్ చేయడంలేదు. మీరు మేనిప్లేటర్ అని మాత్ర మే చెబుతున్నా. మీరు మేనిప్లేటర్ అనిచెప్పడమే నా ఉద్దేశం. వ్యవస్థ ఎంతటిదైనా గానీ మీ రు మేనిప్లేట్ చేయగలరని చెప్పడమే నా ఉద్దేశం. అవినాశ్ రెడ్డి ఫోన్లో మాట్లాడింది చూడండి. నిందితులమధ్య మార్చి14 సాయంత్రం 6 గంటల నుంచి మార్చి15 ఉదయం 8గంటల వరకు సాగిన ఫోన్ కాల్స్ వివరాలు నేను ఇస్తూఉన్నా ఇప్పుడు. స్క్రీన్ మీదచూపిస్తున్నా, దయచేసి దీనితర్వాతైనా సీబీఐ వై.ఎస్.అవినాశ్ రెడ్డిని ఇమ్మీడియట్ గా అరెస్ట్ చేస్తారా.. లేదా? ఎంపీ అవ్వొచ్చు ఆయన, చీఫ్ మినిస్టర్ అవ్వొచ్చు, మనభారతదేశ రాజ్యాంగం ఒక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు, వైస్ ప్రెసిడెంట్ కు, గవర్నర్ కే కొన్నిరాయితీలు ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం, మిగతా ఎవరికీ ఏమీలేదు సార్. ప్రైమ్ మినిస్టర్ ఆర్ ఎనిబడీ రాజకీయం నుంచి వెళ్లినవాళ్లకు ఎవరికీలేదు. మీరుఅనుకుంటున్నారేమో నేను ఎంపీని, సీఎంని అని ఏంలేదు లేదుసార్, మీరుతప్పుచేసినాకూడా చకచకా లాక్కెళ్లిపోతారు. ఏమీలేదు.. హెల్ప్ ఏమీలేదు. మీరు డిఫైన్ చేసుకోవడానికిలేదు. నేను సీఎంనికదా చేస్తానంటే ఒప్పుకోరండి. 10 సంవత్సరాల క్రితం జగన్ అవినీత కేసులపై ఛార్జ్ షీట్ వేస్తే ఇప్పటికీ ట్రయల్ కు ఎందుకు రాలేదన్నది న్యాయస్థానాలు చూసుకుంటాయి. అందుకు నేను అంటున్నాను. అవినీతిసొమ్ముతో మేనిప్లేట్ చేసినా, అధికారాన్ని అడ్డుపెట్టు కొని మేనిప్లేట్ చేసినా, భారతదేశంలోని వ్యవస్థలు ఇంకా దిగజారిపోలేదని గౌరవముఖ్యమం త్రి గారికి నేను తెలియచేస్తున్నా, ఆయనకేసుల విషయం నేను వెళ్లను. ఆయన ఛార్జ్ షీట్లు ఎప్పుడు వేశారు? ఎందుకు డిలే అవుతున్నాయి వెళ్లను నేను, న్యాయస్థానాలు చూసుకుం టాయి.10సంవత్సరాల క్రితం ఛార్జ్ షీట్ వేస్తే, ఇప్పటికికూడా ట్రయల్ కు రాలేదన్న విష యం న్యాయస్థానాలు చూసుకుంటాయి. ఐడోంట్ పాయింట్ ఆన్ దట్. ఎందుకు ట్రయల్ జరగడంలేదు... ఎందుకు ఇతను కోర్టుకు వెళ్లడంలేదు. ప్రతిశుక్రవారం కోర్టుకు వెళ్లాల్సిన వాడు ఏదోవంకపెట్టి, దాదాపు 4, 5 సంవత్సరాలనుంచి ఎవైడ్ చేస్తున్నారు..ఏం జరుగు తోంది అని నేనువెళ్లను. దటీజ్ అప్ టూది లీగల్ ఫ్రెటర్నటీ వాళ్లుచూసుకుంటారు. బట్ ఇదేంటండీ? ముద్దాయిని అరెస్ట్ చేయకుండా ఎంపీ అనిచెప్పి మీనమేషాలు లెక్కేయడం కరెక్ట్ కాదుఅని గౌరవపెద్దలకు, పాత్రికేయమిత్రులకు, అందరికీ తెలియచేస్తున్నా, మీరు కూడా పుంఖానుపుంఖాలు వ్రాయాలి మీరు.ఫోన్ కాల్ లిస్ట్ బయటకువచ్చింది. రేపు ఎస్. ఎం.ఎస్ ల్లో కూడా ఏముందో దే కెన్ బ్రింగ్ ఇట్ అవుట్. ఈ వ్యవస్థల్ని ఎలా మేనిప్లేట్ చేస్తు న్నారు అనేదికూడా మనకు కళ్లకుకట్టినట్టు తెలుస్తోందన్నారు.


ఉమ్మడి గోదావరి జిల్లా వర్షం బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న నారా చంద్రబాబు నాయుడు, ఆ జిల్లాల్లో నేతలతో సమావేశమయ్యారు







## అట్లాంటాలో 20న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు




నట సార్వభౌముడు , మన తెలుగు తేజం నందమూరి తారక రాముడి వంద ఏళ్ళ పండగ అట్లాంటా లో ఈ నెల 20న డేశన మిడిల్ స్కూల్లో ఘనంగా జరుగుతుంది. కుటుంబాలతో కలిసి ఎన్టీఆర్ ఆలోచనా స్రవంతిని , పోరాట పటిమని, ఆదర్శాలని మన ముందు తరాలకి పరిచయం చేసుకుంటూ ఆయన్ని స్మరించుకుందామని అన్న గారి అభిమానులు పిలుపునిచ్చారు. భోజన తదితర నిర్వహణ ఏర్పాట్లు కోసం ఇక్కడ రిజిస్టర్ చేసుకోండి !

https://www.eventbrite.com/e/ntr-centennial-celebrations-atlanta-tickets-629634402447?aff=eand

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఢిల్లీ నుండి గల్లీ వరకూ ఎక్కడ చూసినా మాదకద్రవ్యాలు, గంజాయి కేసులలో వైసీపీ నాయకుల అక్రమ సంపాదన. పాలన చేతకాని జగన్ వలనే ఆంధ్రప్రదేశ్‌కు,తెలుగువారికి చెడ్డ పేరు వస్తుంది.

– కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



# రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది : కోండ్రు మురళి

మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ విజయనగరం అశోక్ గజపతిరాజు బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తూ వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు కాని హామీలు,మోసకారి మాటలతో ప్రజలను నట్టేట ముంచారన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ ప్రగల్బాలు పలికి నిరుద్యుగులను మోసం చేశారన్నారు. ఉద్యోగుల ఓట్ల కోసం సీపీఎస్ రద్దుచేస్తామని చెప్పి నాలుగేళ్లు గడుస్తున్నా ఆమాటను నిలబెట్టుకోక పోగా ఉద్యోగులను ఇక్కట్లకు గురిచేస్తున్నారన్నారు, తాము అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు, ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి



చెప్పడాన్ని కోండ్రు గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీ హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు,కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమీషన్ల కక్కుర్తితో మూడున్న రేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు, అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని సైతం నిర్వీర్యం చేశారన్నారు, టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చామని, కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు,ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చామని జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి, అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారని ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారని నిలదీశారు,చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రెండువేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఘాటుగా విమర్శించారు. కేంద్రం మెడలు వంచి సాధిస్తానన్న ప్రత్యేక హోదా ఏమైందో చెప్పాలని, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాల్ని పాడుచేసు కుంటున్నారన్నారు, మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే యువతీ యువకులకు భవిత అని కోండ్రు అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా ఇంచార్జీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతీయువకుల జీవితాలతో ఆడుకుంటున్న జగన్ : కోళ్ల



బంగారం లాంటి భవిష్యత్ ఉన్న యువతీయువకుల జీవితాలతో ఆటలాడుతున్న సైకో జగన్ రెడ్డి అని లక్కవరపుకోట మండల టీడీపీ పార్టీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ళ లలిత కుమారి మీడియా సమావేశం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్రములో ఏ ఒక్క కొత్త పారిశ్రామిక పరిశ్రమలు నెలకొల్పోకపోగా, రాష్ట్రములో ఉన్న పరిశ్రమలు వైసీపీ నాయకుల చేస్తున్న అక్రమాలకు, అసమర్ధ పాలన వలన వేరే పక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోవడం మనందరకీ తెలిసిన విషయమే. దీనివలన అత్యున్నత చదువులు చదువుకున్న యువతీయువకుల అందరికీ నేడు రాష్ట్రములో ఉపాధి అవకాశాలు లేవన్నారు. దీని ఫలితంగా మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన యువతీయువకుల చెడు మార్గాలలో పడుతున్నారని అన్నారు.

## లోకేష్ సహకారంతో కార్మికుడికి రిక్షా అందజేత



మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడు పెనుమూలి రాజారావు గ్రామంలో బాడుగకు రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తున్నారు. తమ రిక్షా బండి పాడయిపోయి, కొత్త రిక్షా కొనే స్థోమత లేక ఇబ్బంది పడుతున్నానని, తనకు మూడుచక్రాల రిక్షా బండిని అందుజేయాలని గ్రామ పార్టీ నాయకుల ద్వారా నారా లోకేష్ కి అర్జీ పెట్టుకున్నారు. పెనుమూలి రాజారావు అర్జీని పరిశీలించిన మంగళగిరి టీడీపీ కార్యాలయ సిబ్బంది కలిసి మూడుచక్రాల ప్లాట్ఫారం రిక్షాను అందచేశారు.

## అదనపు లోడ్ చార్జీలపై ఆలోచించండి : గౌతు శివాజీ



పలాస నియోజకవర్గ మందస, పలాస, మున్సిపాల్టీ, వజ్రపు కొత్తూరు మండలాల్లో పరిధిలో గల గ్రామాల్లో ఎ.పి.ఇ.పి.డి.సి.యల్ విధించిన స్లాబ్ సిస్టమ్ ద్వారా విద్యుత్ విని యోగదారు వద్ద సంస్థ నియమ నిబంద నలకు లోబడి ప్రతీ నెల విద్యుత్ బిల్లులు వసూలు చేస్తూ, ప్రస్తుతం అదనంగా విని యోగదారులకు అదనపు లోడ్ చార్జీలు పేరుతో వేలల్లో డిమాండ్ నోటీసులు ఇస్తు న్నారు అని మాజీ మంత్రి గౌతు శివాజీ పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు అధనంగా పెంచిన విద్యుత్ చార్జీలతో చెల్లించలేక ఆర్థిక పరమైన ఇబ్బందులకు విని యోగదారులు గురవుతున్నారు.

ఇప్పుడు అదనపు లోడ్ చార్జీలతో డిమాండ్ నోటీసులు ఇవ్వడంతో వినియోగదారుల్లో అయోమ యం నెలకొంది అని తెలియచేసారు. ఈ విధానంతో ప్రజలపై మరింత ఆర్ధి భారం పడి ఇబ్బందులకు గురిఅవుతున్నారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా ఎ.పి.ఇ.పి. డి.సి.యల్ సంస్థ ఏ కారణం చేత ఈ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారో! అధికారులు తెలియచేయాలని డిమాండ్ చేసారు. దీనికి సంబంధించి మీకు పై అధికారుల నుండి ఏమైనా లిఖితపూర్వక ఆదేశాలు ఉన్నట్లైతే సదరు కాపీని మాకు అందజేయగలరనీ అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయం పై ప్రభుత్వం పునరాలోచన చేసేలా ఉన్నత అధికారులకు నివేదించి ప్రజలపై ఈ అదనపు భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు ఇతనితో పాటు రాష్ట్ర కార్యదర్శి బాబురావు, బిసి ప్రధాన కార్యదర్శి కామేష్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి విఠల్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్,గాలి క్రిష్ణ, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, రవిశంకర్, సురేష్,అత్మరావు, క్రిష్ణ, సత్యం పాల్గొన్నారు.

## వేములవలసలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కోరాడ



భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం వేములవలస గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి రచ్చబండ లో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాన్ని వివరిస్తూ స్థానిక సమస్యలపై చర్చించిన భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు గారు వారితోపాటు వేములవలస పంచాయతీ సర్పంచ్ లంక కొండమ్మ విశాఖపట్నం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ వార్డ్ మెంబర్లు మండల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

బొండాలు రకం ధాన్యం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొనుగోలు చెయ్యాలి. తడిసిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు నష్టపోయిన వరి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలి.

– వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్యే



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: గొల్లపల్లి



మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని రాజోలు తహశీల్దార్ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు సర్వనాశనం అయిపోయారని అన్నారు. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో మాత్రమే రైతు నష్టపోయాడని అన్నారు. రైతు పండించిన దాన్యానికి సమయానికి ప్రభుత్వం సంచులు ఇవ్వక అకాల వర్షాలతో ధాన్యం పూర్తిగా తడిచిపోయి మొలకలు వచ్చి రైతు నానా ఇబ్బందులకు గురి అవుతుందని దీనికి కారణం ప్రభుత్వ అసమర్థత మాత్రమే అన్నారు. చేలలో పడిపోయిన చేలను కోయటానికి ఖర్చు ఎక్కువగా అవటం రైతులకు భారం అయిపోయిందన్నారు. ఉపయోగం లేని రైతు భరోసా కేంద్రాలను తాళాలు వేసుకోవడం మంచిదని. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని. రైతుల పేరిట ఉన్న ప్రభుత్వ రుణాలను రద్దు చేసి రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్. కసుకుర్తి త్రినాధస్వామి. చాగంటి స్వామి. ముప్పర్తి నాని. కాండ్రేగుల సత్యనారాయణ. సర్పంచ్ కడలి సత్యనారాయణ. పొలమూరి శ్యాంబాబు. పిండి సత్యనారాయణ. కాండ్రేగుల రాము. నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి : కోవెలమూడి



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో నియోజ కవర్గ పరిధిలోని నాయకులకు, కార్యకర్తలకు ఆర్టి ఎస్/ టెలిగ్రామ్ బాట్/మన టిడిపి యాప్/ ఓటర్ వెరిఫికేషన్/ హౌస్ మ్యాపింగ్ పై ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు. క్లస్టర్/ యూనిట్ / బూత్ ఇంచార్జిలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచిం చారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన యాప్ లపై శిక్షణ తీసుకుని సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలన్నారు. టీడీపీ నేతలు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో కన్నీరుమున్నీరవుతున్న రైతులు : వేగుళ్ళ



అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టం వలన రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని. వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్న తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోవడంతో రైతులు ఎక్కువగా నష్టపోయారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముందు నుంచే ధాన్యం మిల్లర్ల వద్దకు తోలడానికి సరైన విధానాన్ని అధికారులు చేపట్టి ఉంటే ఈ రోజు రైతుకు ఈ పరిస్థితి వచ్చేది కాదని ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రైతు ప్రభుత్వం అని పదే పదే చెప్పుకునే ఈ వైసీపీ ప్రభుత్వానికి రైతులు గోడు పట్టడం లేదని దుర్వారబట్టారు. పొలాలలో పండించిన పంట అలాగే ఉందని, కల్లాల్లో దాన్యం కల్లాల్లోనే ఉండిపోయిందని, అకాల వర్షాల తడిచిన ధాన్యం మొలకలు రావడంలో రైతులను నట్టేట ముంచాయని పేర్కొన్నారు. బొండాలు రకం ధాన్యం కోనసీమ జిల్లాలో కొనుగోలు చేయడానికి వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన వరి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం. వెదురుమూడి. అంగర. పడమరఖండ్రిక. టేకి. మాచర గ్రామాల టిడిపి నాయకులు. కార్యకర్తలు. రైతులు పాల్గొన్నారు.



రైతుగళం రైతుల కోసం తెలుగుదేశం కార్యక్రమంలో చెరుకుమిల్లి నుంచి గోపాలపురం తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకట రాజు రాష్ట్ర నాయకులు. కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.



నిడదవోలు నియోజకవర్గంలో అకాల వర్షాలు కారణంగా తడి సిన ధాన్యం రాసులను పరిశీలి స్తున్న తెలుగుదేశం స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి జవహర్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతు ల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి నిడదవోలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ బూరుగుపల్లి శేషారావు. ఇతర నాయకులు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో కనీస. మందులు మాత్రలు లేకపోవడం దారుణమని. చిత్తూరు జిల్లాలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలన్నీ కూడా కుదేలు అయ్యాయని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆయన... ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలంటూ పది డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ... పేదలు అనేకమంది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పైన ఆధారపడి ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని. కానీ అక్కడ పరిస్థితులు పేదలను నిరుత్సాహపరిచేలా ఉన్నాయన్నారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో కనీసం మందులు. మాత్రలు. సూదులు. దూది కూడా లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రి పైన ఆధారపడవలసి వస్తుందన్నారు. సరైన సమయంలో చికిత్స అందక చాలా మంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్. కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు




ఏలూరు జిల్లా. కైకలూరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ ఫైర్ బ్రాండ్.వైకాపా గుండెల్లో సింహస్వప్నం,దళిత జాతి ముద్దుబిడ్డ. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ "ఎమ్మెస్.రాజు"కి కైకలూరు నియోజకవర్గం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. దళితుల అండ దండ టిడిపి జెండా కావున రాబోయే కాలంలో మీతో పాటుగా,మా వంతు పార్టీ గెలుపుకు కృషిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి,రాష్ట్ర అభివృద్ధికి మరియు రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో జీవించడానికి కృషి చేస్తామని నియోజకవర్గం తరపున తెలియజేస్తున్నాము.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో దేవాలయాల సొమ్ముకి సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిరక్షకుడు మాత్రమే... మరోసారి సీఎం అవడం కోసం, రాష్ట్రాన్ని దోచుకు తినడానికి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు.

– బోండా ఉమ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు





## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

అకాల వర్షాల కారణంగా అమరావతి సత్తెనపల్లి రోడ్ ఆరు డొంకల భావి సమీపంలో దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప పంట పొలాలను పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం.. అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు వారిని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. మొక్కజొన్న పంట 20000 మిరప పంటకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులకు మిర్చి కాపాడుకునే పట్టాలు ఇవ్వలేదని రైతులు పంటను అకాల వర్షానికి ఎలా కాపాడుకుంటారు అనే ఆవేదన వ్యక్తం చేశారు.



## ఉద్యోగాలు లేక మత్తుకు బానిసలవుతున్న యువత

జగన్‌రెడ్డి సైకో పాలనతో గడిచిన మూడేళ్లలో రాష్ట్రం సుమారు లక్ష 30 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులను కోల్పోయిందని, దీంతో కొత్త కంపెనీలు రాష్ట్రంలోకి రాక ఉద్యోగాలు లేక యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా అవుతోందని ఎంఎస్ బేగ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో పలువురు నేతలు పాల్గొని మాట్లాడారు. జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయిసుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గంజాయివనంగా తయారు చేసిన ముఖ్యమంత్రి అని జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. టిడిపి హయాంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారని, నేడు జగన్మోహన్‌రెడ్డి డ్రగ్స్, గంజాయి, మద్యంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ దనేకుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బిసి సెల్ నాయకులు బూర కనకారావు , డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, కొప్పుల గంగాధర్ రెడ్డి, నందం భవాని ప్రసాద్, గోలి శ్రీనివాసరావు, ఖాజా అలీ, బేవర రవి కుమార్, కొల్లి దుర్గారావు పాల్గొన్నారు

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

### రైతుకు మద్దతుగా...



జొన్నలను మొక్కజొన్నలను తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని పొన్నూరు పట్టణంలోని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీస్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ధూళిపాళ్ళ నరేంద్ర.



కృష్ణాజిల్లా, రొయ్యూరులో అకాల వర్షాలకు పాడైపోయిన పంటలను టిడిపి నేత లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ పరిశీలించారు.

# జగన్ ప్రజల డబ్బుతో యాగం చేయటం విడ్డూరం

రాజశ్యామల యాగం చేసే అర్హత ముఖ్యమంత్రి జగన్‌కి లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ విమర్శించారు. విజయవాడ మొఘల్రాజపురంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ మతాన్ని నమ్మేవారే ఆ యాగం చేయాలని బోండా ఉమ పేర్కొన్నారు. జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావటానికి ప్రజల డబ్బుతో రాజశ్యామల యాగం చేయటం విడ్డూరమన్నారు. వైసీపీ నేతలు యాగం చేయాలంటే వారి సొంత డబ్బుతో చేయాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్న జగన్ వారి ఆగ్రహానికి గురికాక తప్పదని బోండా ఉమ పేర్కొన్నారు. "జగన్ నేలమాలికల్లో దాచిన డబ్బుని బయటికి తీసి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతితో సంపాదించిన డబ్బుతో రాజ శ్యామల యాగం చేసుకుంటే తమకు తప్పు లేదన్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు సంబంధించిన డబ్బుతో



రాజ్యశ్యామల యాగం చేస్తున్నారన్నారు. ఒక తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రెండున్నర కోట్లు తీసుకున్నారని జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో దేవాలయాల సొమ్ముకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక పరిరక్షకుడు మాత్రమే అని మరోసారి ముఖ్యమంత్రి అవడం కోసం, రాష్ట్రాన్ని దోచుకు తినడానికి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు? ఏ దేవాలయాల నుంచి అయితే రాజశ్యామల యాగానికి డబ్బులు తెప్పించుకున్నారో అవి వెంటనే వెనక్కి జమ చేయాలని డిమాండ్ చేసారు. హిందూ మనోభావాలు దెబ్బతినే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని ఉమా మండిపడ్డారు.

# యువతని నట్టేట ముంచిన జగన్

ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కిన సీఎం జగన్ యువతని నట్టేట ముంచాడని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. నరసరావుపేటలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం కాక ముందు జగన్‌కి ఎన్ని ఆస్తులు ఉన్నాయో, ఇప్పుడు ఎన్ని ఆస్తులు ఉన్నాయో చెప్పగలవా అని సవాల్ విసిరారు. వైసీపీ పరిపాలనలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, పీజీ చేసిన వాళ్లకు వాలంటీర్ ఉద్యోగం ఇచ్చి వారి జీవితాలను పూర్తిగా నాశనం చేశారన్నారు. టీడీపీ పాలనలో 35% నిరుద్యోగ సమస్య ఉంటే, వైసీపీ ప్రభుత్వంలో అది 73% శాతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి ఎగుమతుల్లో దేశంలో ఏపి మొదటి స్థానంలో ఉందని, విచ్చలవిడిగా గంజాయి దొరకడం దౌర్భాగ్యం అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు



మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో రైతులు తీవ్రంగా నష్టపోతే అధికార పార్టీకి చెందిన మంత్రులు, కానీ ఎమ్మెల్యేలు కానీ రైతులను కనీసం వెళ్లి పరామర్శించిక పోవటం సిగ్గుచేటన్నారు. అల్లూరివారిపాలెం లో వైసిపి కార్యకర్తలు ఒక యువకున్ని దారుణంగా హత్య చేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, నాయకులు జొట్టి చంద్రశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం అందజేయాలి

నకరికల్లు మండలంలో కండ్లకుంట, దేవవరం, రూపెనగుంట్ల, తురకపాలెం గ్రామాల్లో అకాల వర్షాలకు తడిచిన పంటలను టిడిపినేత నాగోతు శౌరయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి గురువారం పరిశీలించారు. అనంతరం నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందించాలని తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ పాలనలో రాష్ట్ర యువత పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. ఉపాధి లేక యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వచ్చిన పరిశ్రమలను వెళ్లగొట్టారు.

- వేగేశన నరేంద్ర వర్మ ,బాపట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్

# మొక్కజొన్న రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి : గొట్టిపాటి రవికుమార్



కొత్తరెడ్డిపాలేం గ్రామం నందు గురువారం నాడు అకాల వర్షాల చేత పూర్తిగా పంట నష్టపోయిన మొక్కజొన్న, పసుపు రైతన్నల ను ఆదుకోవాలని రైతులు,రైతు నేతలు స్థానిక తెదేపా నేతలతో కలిసి మొక్కజొన్న పొలాలను అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. నష్టపోయిన మొక్కజొన్న, పసుపు రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. ఎకరాకు దాదాపు 50 వేల రూపాయల పెట్టుబడితో వ్యవసాయం చేసి అకాల వర్షాల వలన పూర్తిగా పంట నష్టపోయిన మొక్కజొన్న, పసుపు రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన మొక్కజొన్న, పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల వద్ద ఉన్న మొక్కజొన్న, పసుపు పంటలను కొనుగోలు చేపట్టాలి. మొక్కజొన్న, పసుపు రైతన్నలు ఆరుగాలం పండించిన పంట చేతికి రాక అకాల వర్షాలతో పంట నష్టపోయి పూర్తిగా దెబ్బ తిన్నాడన్నారు. రైతన్నకు పంట నష్ట బీమాలు చెల్లించి వెంటనే రైతును ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము అని శాసనసభ్యులు తెలిపారు.

# రామతీర్థం గ్రామంలోని బీచ్ రిసార్ట్ వద్ద సెల్ఫీ చాలెంజ్ చేసిన దినేష్‌రెడ్డి



గత ప్రభుత్వంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శాసనసభ్యుడిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా కోవూరు నియోజవర్గంలో మేపాడు,రామతీర్థం వద్ద దాదాపు 12 కోట్ల నిధులతో పర్యాటక రంగం అభివృద్ధి పనులు చేశారని మీ హయాంలో ఏమి సాధించారో చెప్పాలని ఛాలెంజ్ చేశారు. రామతీర్థం బీచ్ రిసార్ట్ దాదాపు 5 కోట్ల రూపాయల నిధులతో సుందరంగా నిర్మాణం చేస్తే నేడు నాలుగు సంవత్సరా లుగా ఎందుకు పనికి రాకుండా తాళం వేసి నిరుప యోగంగా ఉంచడం ఈ ప్రభుత్వ అసమర్ధతను తెలియచేస్తోంది అని తెలిపారు. ఉపాధికోసం ఉపయో గపడే శాశ్వత కట్టడాలు ఎలానూ కట్టించాలని వారు కనీసం కట్టించిన వాటిని అయినా ఉపయోగంలోకి తెచ్చి నలుగురుకీ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్ని కోట్ల ప్రజాధనం నిరుప యోగంగా వదిలేయడం ఈ శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డికి ఎందుకు కనిపించడంలేదు అని దుయ్యబట్టారు వెంటనే ఈ బీచ్ రిసార్ట్ ని ఉపయోగంలోకి తీసుకు రావాలని ఛాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,మాజీ సర్పంచ్ చిమట వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి కోట గోపి ,పకీర్‌అయ్యా ,గోవింద్ ,ప్రభాకర్,రాగాల శరణ్ తదితులు పాల్గొన్నారు.

# యువతను నిలువునా మోసం చేసిన జగన్

## జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని, యువ తను నిలువునా మోసం చేశారని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకా రం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిం దని నూకసాని అన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డా రని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పారన్న విషయాన్ని ఈ సందర్భంగా నూకసాని గుర్తు చేశా రు. సిఎంఐఈ నివేదిక ప్రకారం రాష్ట్రం లో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగింద న్నారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మం దికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డే అసెంబ్లీలో చెప్పారని నూకసాని అన్నారు. కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని నూక సాని డిమాండ్ చేశారు. కమీషన్ల కక్కుర్తితో మూడున్నరేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని నూక సాని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అమరావతి నిర్మాణం తో 15 లక్షల ఉద్యోగాల కల్ప నకు శ్రీకారం చుడితే జగన్ అమరావతిని నిర్వీర్యం చేశారని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు.

# ప్రశాంతంగా ఉండే కుప్పం నియోజకవర్గాన్ని మరో పులివెందుల చెయ్యేద్దు

## ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు, ప్రశాంతంగా ఉండే కుప్పం నియోజకవర్గం అని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం నియోజకవర్గం లోని కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గురువారం 19,20,21 వార్డులలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లక్ష ఓట్లు మెజార్టీ వచ్చే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డులోని ముఖ్య నాయకులు వార్డులో అమలు చేయవలసిన విధానాలు, మన ప్రభుత్వం వస్తే ఏమి చేయాలి అనే అంశాలపై దృష్టి సాధించి వాటిని ఒక మేనిఫెస్టో తయారుచేసి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వార్డులలో కాలువలపై మూతలు లేకపోవడం వలన ప్రజలకు వ్యాధులు సోకుతున్నాయని దానిపై వెంటనే ప్రభుత్వం దృష్టి సాధించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీటన్నిటిపై కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేస్తానని తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలు తేలేక పోవడం వల్ల పరిశ్రమల మీద వచ్చే ఆదాయాన్నికోల్పోయింది అని అన్నారు. తద్వారా ఆనష్టాన్ని ప్రజలపై టాక్స్ ల రూపంలో ఈ ప్రభుత్వం వసూలు చేస్తుందని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో పన్నులు తక్కువ శాతం విధించాలని, అట్లా కాకుండా ఒకేసారి ఎక్కువ శాతం పన్ను విధిస్తే ప్రజలకు భారం అవుతుందని. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని అన్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పం నియోజకవర్గం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో పులివెందుల లాగా తయారు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలపై కేసులు నమోదు చేసి, రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన వెనక్కు తగ్గబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే మన ధ్యేయమని, కుప్పం నియోజకవర్గంలో లక్ష మెజార్టీ లక్ష్యం అని కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో జగన్ పుణ్యమా అంటూ పరిపాలన గాడితప్పింది. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చివేశారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలి.

- కాల్వ శ్రీనివాసులు, పార్లమెంటు అధ్యక్షులు

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్‌గా ఏపీ మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారాన్ని అందించి అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గంజాయి.మారకద్రవ్యాలు అక్రమ రవాణాకు హబ్ గా మారిందని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రతి ఏటా విడుదల చేసే వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతోందని వెల్లడయిందన్నారు. 2021 లో దేశవ్యాప్తంగా 7.5 లక్షల కిలోల గంజాయిని అధికారులు సీజ్ చేస్తే దానిలో రెండు లక్షలకు పైగా గంజాయి కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడిందని, దేశంలో పట్టుబడిన మొత్తం తో పోలిస్తే ఇది సుమారు 26 శాతానికి పైగా ఉందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటుతుంటే దాన్ని తరలించే వారిపై మాత్రం కేవలం 1775 కేసులు మాత్రమే పెట్టారని, దీన్నిబట్టి చూస్తే వైసిపి నాయకులు

## రజనీకాంత్‌పై వైసిపి మూకల అసభ్యకర విమర్శల దాడి : సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్



ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనతో తన అనుబంధాన్ని అనుభవాలను పంచుకున్న సూపర్ స్టార్ రజనీ కాంత్‌పై వైసీపీ మూకల అసభ్యకర విమర్శల దాడి అభ్యంతరకరం, దారుణంగా ఉందని సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ అన్నారు. జగన్ మోహన్ ఇదేనా మీరు నేర్పిన సంస్కారం.. నీ అదేశాలు లేకుండా మీ నాయకులు మాట్లాడరు అనేది జగమెరిగిన సత్యమని ఆయన అన్నారు. రజనీకాంత్ విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నేను కూడ పాల్గొన్నాను. అయన చంద్రబాబుని పొగిడితే జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఉలిక్కి పడ్డాడని ప్రశ్నించారు. అమ్మా రోజమ్మ ఒక్క ఛాన్స్ అంటూ సూపర్ స్టార్ రజనీ కాంత్ కాళ్ళ మీద పడ్డ రోజా కూడా ఆయనను నీవు విమర్శించడమేంటని వాపోయారు. అయినా తీవ్ర అహంకారంతో ఆయనపై చేస్తున్న అర్థం లేని విమర్శలను తెలుగు ప్రజలు ఎవరూ సహించరు. శిఖరం లాంటి వ్యక్తిత్వం కలిగిన రజనీ క్యారెక్టర్ పై మీ పార్టీ నేతల విమర్శలు ఆకా శం పై ఉమ్మి వేయడమే అని అన్నారు. నోటిదూల నేతలను జగన్ అదుపులో పెట్టుకోవాలి. జరిగిన దానికి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా రజనీ కాంత్‌కి క్షమాపణ చెప్పాలన్నారు.

## మోసపూరిత వాగ్ధానం చేసి యువతను పూర్తిగా విస్మరించిన జగన్ : సోమిరెడ్డి వెంకటేశ్వర్లు



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాననీ మోసపూరిత వాగ్దానం చేసి నమ్మించి ఓట్లు పొంది అధికారాన్ని చేపట్టిన తర్వాత యువతను పూర్తిగా విస్మరించారనీ కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. వారు జిల్లా టిడిపి కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేస్తానన్న జగన్మోహన్రెడ్డి ఆమాటను మరిచిపోయారనీ, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని రావడం చేతకాని సి.యం. జగన్, మరియు వారి పార్టీ నాయకుల కారణంగా వారి దురాగతాల వల్ల రాష్ట్రానికి గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో వచ్చిన పరిశ్రమ లు కూడా పొరుగు రాష్ట్రాలకు వెల్లెలా చేశా రనీ, అందుకవల్లనే నేడు యువత నిరాశతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఈ తరుణంలో వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ అండగా నిలబడేందుకు గాను యువగళం పేరుతో పాదయాత్రకు పూనుకొని 400 రోజులు. 4000 కి.మీ. మేరకు కొనసాగించాలనీ, రాష్ట్రంలోని యువతకు అండగా నిలిచేందుకు నిర్ణయించుకొని గత 2023 జనవరి 27 నుండి పాదయాత్ర కొనసాగిస్తున్న లోకేష్ బాబుకి యువకులు, రైతులు, ప్రజానీకం ఎక్కడికక్కడ స్వాగతం పలుకుతూ తండోప తండాలుగా హాజరై పాదయాత్రలో పాలు పంచుకొంటూ, రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి రాక్షస పాలన నశించాలనీ, తిరిగి ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు రావాలనీ వారి యొక్క మద్దతును తెలియజేస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేని జగన్మోహన్రెడ్డి తన పార్టీ శాసనసభ్యులను రెచ్చగొట్టి లోకేష్ పాద యాత్రను అడ్డుకునేందుకు పాదయాత్రను ఫేయిల్ చేసేందుకు కుట్రలు చేస్తూ నల్ల దుస్తులతో నిరసన తెలుపుతూ పాదయాత్రను భగ్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు అయినా ప్రజలు యువగళం పాదయాత్రను విజయవంతం చేస్తు లోకేష్‌కి మనోధైర్యాన్నిచ్చి ముందుకు నడిపిస్తున్నారు.

## ఎమ్మిగనూరులో లోకేష్ పాదయాత్ర విజయవంతం



ఎమ్మిగనూరు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా. బి వి జయ నాగేశ్వర రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి స్థానిక వైసిపి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఇటీవల జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఎమ్మిగనూరు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక వైసిపి శాసన సభ్యులు చెన్నాకేశవ రెడ్డిపై తమ యువనేత నారా లోకేష్ చేసిన వాఖ్యలపై పత్రికా సమావేశం నిర్వహించి లోకేష్ దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. చెన్నకేశవ రెడ్డి పై పోటీ చేయడానికి జయనాగేశ్వర రెడ్డి అయిన నేను చాలని లోకేష్ బాబు పోటీ చేసే అంత స్థాయి చెన్నాకేశవరెడ్డికి లేదని గుర్తు చేశారు.

## ప్రజలను సమస్యలను తెలుసుకుంటున్న పల్లె రఘునాథ్‌రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కొత్తచెరువు మండలం కొత్తచెరువు టౌన్‌లోని కొండ కింద ఏరియాలో టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు నిర్వహించడం జరిగి నది. 70 కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమస్యలను కనుగొని 9261292612 ఈ నెంబరుకు 110 మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగినది. విచారణ మేరకు వారి సమస్యలు ఎక్కువగా స్టోర్ బియ్యం సరిగా అందక పోవడం, డ్రైనేజీ సమస్య, పెన్షన్లు తొలగించడం, స్మశానాల సమస్యలు సమస్యలన్నీ పరిష్కరించడానికి రాబోయే 2024 ఎన్నికలలో నారా చంద్ర బాబు నాయుడు గెలవాలి. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో మన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గెలవాలి.

## సత్యసాయి జిల్లాలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం



శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం పార్లమెంటు ,పెనుకొండ నియోజక వర్గం,గోరంట్ల మండలం, క్లస్టర్ 10 నందు పాలసముద్రం గ్రామంలో నిన్న,నేడు ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ,పెనుకొండ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బి.కె.పార్థసారథి ఆదేశాలతో పాలసముద్రం గ్రామ పంచాయతీ, బెల్లలాచెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



చిలమత్తూరు మండలం చిలమత్తూరు గ్రామం బ్రాహ్మణ వీధిలో క్లస్టర్ 10 ఇంచార్జ్ సి నందిశప్ప ఆధ్వర్యంలో మే నెల 3 తేదీ 2023 సాయంత్రం ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు నూరు ఇళ్లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు రామప్ప టేక్ లోడ్ సర్పంచ్ భైరవరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



దారిపొడవునా యువత, మహిళలు, వృద్ధులు నా ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. బుడగ జంగాలు, రాయలసీమ మాదిగ దండోరా నాయకులు, చేనేతలు, కోడుమూరు మండల రైతులు, ప్రజలు వారి సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## చంద్రబాబు పర్యటనకు మద్దతుగా తరలిన మండల నాయకులు



ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు సారథ్యంలో ఉంగుటూరు మండలంలో జరిగే నారా చంద్రబాబునాయుడు పర్యటనకి చింతలపూడి మండల నాయకులు గురువారం బయలుదేరారు. రైతులు పడుతున్న ఇబ్బందులు, తడిచిన ధాన్యం రాశులని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పడిన ఇబ్బందులు తెలుసుకుని ప్రభుత్వం పై పోరాటానికి రైతులకు మద్దతుగా వెళుతున్నట్లు తెలిపారు.



## చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన చింతమనేని

ఉంగుటూరు పర్యటనకు విచ్చేసిన చంద్రబాబును దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కాన్వాయ్‌కి ఎదురెళ్లి పుష్పగుచ్ఛం అందించారు. చింతమనేని వెంట భారీ స్థాయిలో దెందులూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతకాని వైసిపి ప్రభుత్వం



అచ్యుతాపురం: ఏపీఐఐసీ పైపులైను పరిహారం పంపిణీలో టిడిపి నాయకులు అక్రమాలు పాల్పడ్డారంటూ యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు, వైకాపా నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారానికి నిరసన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని టిడిపి నాయకులు ప్రకటించారు. టిడిపి మత్స్యకార నాయకులు విలేకరులతో మాట్లాడారు. పైపులైను ప్యాకేజీలో రూ. 2 కోట్ల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే కన్నబాబు, వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారంలో నిజం ఉంటే ఈ నాలుగేళ్ల పాలనలో విచారణ చేయకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడిన నాయకులపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించాడు. పరిహారం పంపిణీ మొత్తం ఆన్‌లైన్ ద్వారా జరిగితే అవినీతికి అవకాశం ఎక్కడ ఉంటుందన్నారు. అర్హులైన మత్స్యకారులకు నాలుగేళ్లగా ప్యాకేజీ ఇవ్వలేక టిడిపిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. ఎన్నికలు ముందు 2013 భూ సేకరణ చట్టం ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు ప్యాకేజీ అందిస్తామని, ఇంటికో ఉద్యోగం అందిస్తామని మత్స్యకారులను మోసగించింది. వైకాపాయేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పూడిమడకలో ఎలాంటి అభివృద్ధి లేదని విమర్శించారు.

శెట్టి నిర్మాణం, పూడిమడక పర్యాటక అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. తప్పుడు ఆరోపణ. లపై వివరణ ఇవ్వకుంటే ఎమ్మెల్యే కన్నబాబును పూడి మడకలో తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మెదుగు బావునాయుడు, సమ్మింగ్ లక్ష్మణ్, పొన్నదుళ్ల కొండబాబు, మేరుగు మహేష్, కాసుబాబు, బంగారయ్య పాల్గొన్నారు.

## సమస్యలు తీరాలంటే చంద్రబాబు రావాలి

పుట్టపర్తి నియోజకవర్గం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం కొత్తచెరువు మండల కేంద్రంలోని కొండ కింద ఏరియాలో గురువారం నిర్వహించారు. ప్రతిఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని 9261292612 ఈ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. రేషన్ బియ్యం సరిగా అందకపోవడం, డ్రైనేజ్ సమస్య, పెన్షన్లు తొలగించడం, స్మశానాల సమస్యలను నేతల దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించడానికి రాబోయే 2024 ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు గెలిపించాలని, ఆదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని గెలిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలక్క వెంకటరమణప్ప, మాజీ సర్పంచ్ శివప్ప, టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, మండలం మైనార్టీ నాయకుడు సైకిల్ షాప్ బాబా, హిందూపురం పార్లమెంట్ ఎస్టీ సెల్ నాగమణి, అగ్రిగోల్డ్ మునీర్, బాలాజీ, మాజీ టీచర్ నాగేంద్ర ప్రసాద్ సార్, మైలేపల్లి శివ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి మండలంలో టీడీపీ ఇంచార్జి మాలేపాటి పర్యటన

కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం దగదర్తి మండలం, కొత్తపల్లి కౌరుగుంట గ్రామ పర్యటించారు. గ్రామంలోని హరిజనవాడలో త్రాగునీటికి ఉపయోగించు బావి మురుగునీరు ఉండడం వలన నీటిని ఉపయోగించేందుకు వీలు లేదన్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. బావిని పునరుద్ధరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, నగళ్ళ సుధాకర్, ఎందేటి తిరుపతి, అంబటి రమేష్, విడవలూరు మల్లికార్జున్, వల్లెపు మల్లికార్జున, హరిప్రసాద్, ఆనంద్ పాల్ తదితరులు ఉన్నారు.



## పుంగనూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



పుంగనూరు నియోజకవర్గం అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్లలో గురువారం టీడీపీ కరపత్రాలను చల్లా ఆవిష్కరించారు. అర్హులందరికీ ఇల్లు, ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. ప్రమాదంలో మరణిస్తే రూ. 5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు చంద్రన్న బీమా ద్వారా అందిస్తామన్నారు.

## జగన్ హయాంలో సర్వనాశనం

ఒకనాడు సన్ రైజ్ స్టేట్‌గా వెలుగుందిన ఆంధ్ర ప్రదేశ్ నేడు దివాలా తీసింది. రాష్ట్రంలో జగన్ రివర్స్ పాలనలో అన్ని అన్ని వ్యవస్థలు పాట్టీ భ్రష్టు పట్టి పోయిపతనావస్థకు చేరుకున్నాయి. వేయికిలోమీటర్ల సువిశాల సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో సహజ వనరులను వినియోగించుకొని విజన్ 2020 తో 2021 నాటికి ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నంబర్ వన్ గా చేయాలని అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమించారు. ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఆంధ్రప్రదేశ్‌కు వరుసగా నాలుగు సార్లు మొదటి స్థానం లభించింది. మౌలిక సదుపాయాల కల్పన, నీటి నిర్వహణ, నదుల అనుసంధానతో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో నిలిచింది. చంద్రబాబు ప్రపంచమంతా తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకుని వచ్చారు. ఐదేళ్ల టీడీపీ పాలల్లో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. అందులో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పడి 5.13 లక్షల మంది కి ఉద్యోగాల కల్పన జరిగింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా మూడుసార్లు పెట్టుబడుల కోసం విశాఖ జిల్లా సమ్మిట్ లు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూమి, విద్యుత్,నీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పారిశ్రామికవేత్తలకు చంద్రబాబుకు దన్ను గా నిలిచారు. అప్పట్లో అలా వెలిగిన రాష్ట్రం జగన్ పాలన మొత్తంగా నాశనమైంది. ఒక పరిశ్రమ లేదు, పెట్టుబడి లేదు. జగన్ పాలాల్లో విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఈ విషయంలో 14వ స్థానానికి దిగజారిందని సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒక నివేదికలో స్పష్టంగా చెప్పింది. దేశం మొత్తంలో 2019 అక్టోబర్ నుంచి 2022 డిసెంబర్ వరకు మొత్తం విదేశీ పెట్టకూడదు రూ. 13,42, 389 కోట్లు గాక దీనిలో ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 0.42 శాతం అని ఆ నివేదిక వెల్లడించిన అంశంతో రాష్ట్రం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది చేస్తున్నామని చెప్పుకునే వైసిపి నేతలకు ఈ విషయం సిగ్గుగా అనిపిస్తుందో లేదో తెలియదు. దీనివల్ల వైసిపి నేతలకు వచ్చిన నష్టమేమీ లేదు గాని పరిశ్రమలు లేక ఉద్యోగాలు లేక యువత తీవ్రంగా నష్టపోయిందని చెప్పాలి. ఒక మేజర్, 11 మైనర్ పోర్టులు ఉన్న రాష్ట్రం మనది. అటువంటిది ఎగుమతి సన్నద్ధత విషయంలో ఏడవ స్థానంలో ఉందంటే సిగ్గుచేటుగా భావించాలి. ప్రజావేదిక విధ్వంసంతో జగన్ పాలన ప్రారంభించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోఏ పరిస్థితులు కల్పించారు. జగన్ ప్రభుత్వ టెర్రరిజం ఆంధ్రప్రదేశ్ పై పారిశ్రామికవేత్తల నమ్మకాన్ని చేతులారా నాశనం చేసింది. లూ లూ కంపెనీ ప్రతినిధులు భవిష్యత్తులో ఏపీ మొఖం కూడా చూడము అన్నారంటే జగన్ పాలనలో అరాచకం ఎలా ఉందో ఇట్టే అర్ధమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు రద్దు చేయడం తప్పు,పారదర్శకంగా వ్యవహరించకపోతే రాష్ట్రానికి పెట్టుబడులు రావు,అభివృద్ధి దెబ్బతింటుందని అప్పటి కేంద్ర ఇంద్ర శాఖ మంత్రి రాష్ట్రానికి లేఖ రాసిన మొండి జగన్ సర్కార్ వినలేదు. పారిశ్రామికవేత్తలు ఏపీకి వెళ్లాలనుకోవడం లేదు. అక్కడ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిబంధనలు మారుస్తుంటుంది అని వేదాంత గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాప పడుతున్నానని అక్మే సోలార్ హెూల్డింగ్స్‌కి చెందిన శశిశేఖర్ మాటలు ఏపీలో పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

## కమిషన్ల కోసమే భోగాపురం నాటకం: వంగలపూడి అనిత

ముఖ్యమంత్రి పనులు చూస్తుంటే చెల్లిపెళ్లి జరగాలి మళ్లీమళ్లీ అన్నట్టున్నాయని, చంద్రబాబు శంఖుస్థాపనలుచేసిన వాటికి మరలాచేయడం, చంద్రబాబు కట్టించిన భవనాలకు రంగులేయిం చడమే అందుకు నిదర్శనమని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగ లపూడి అనిత ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడాతూ "2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు శంఖుస్థాపన చేసిన భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి నిన్న జగన్ మరలా శంఖుస్థాపనచేస్తూ, వంగలేకనిలబడే ఇనుప చువ్వలపై కొబ్బరికాయకొట్టాడు. భోగాపురం విమానాశ్రయం మణిహారమనే విషయం జగన్‌కు గతంలో తెలియదా? చంద్రబాబుగారు శంఖుస్థాపన చేసినప్పుడు దాని విలువు తెలియదా? డిఫెన్స్ ఎయిర్ పోర్ట్‌కి, సివిల్ ఎయిర్‌పోర్ట్‌కి ముఖ్యమంత్రికి తేడా తెలుసా అన్నసందేహం కలుగుతోంది. చంద్రబాబు గతంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, 2,600 ఎకరాలు సేకరించారు. దానిలో ప్రభుత్వభూమి 422 ఎకరాలు, డీపట్టా 822 ఎకరాలు, జిరాయితీ భూమి 1300 ఎకరాలు కలిపి దాదాపు 2,624 ఎకరాలు సేకరించారు. ఆరోజున 2,365 ఎకరాలకు రైతులకు పరిహారం కూడా ఇవ్వడం జరిగింది. నిర్వాసితులకు ఎలాంటి సమస్యలు లేకుండా కేంద్ర ప్రభుత్వ చొరవతో సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ వ్యవహా రంలో 171 ఎకరాలకు సంబంధించి చిన్నచిన్న సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. అన్నీ క్లియర్ చేసి, అన్ని అనుమతులతో 2019 ఫిబ్రవరి 14న ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. బుర్ర, బుద్ధిలేని జగన్మోహన్ రెడ్డి గతంలో భోగాపురం విమానాశ్రయ నిర్మాణంపై మాట్లాడిందేమిటి అప్పుడు చేసిందేమిటి? ఇన్నేళ్లలో జగన్‌కు ఏనాడు గుర్తుకురాని భోగాపురం విమానాశ్రయ నిర్మాణం ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చింది? త్వరలోనే విశాఖపట్నం వెళ్లాలని ఉబలాడు పడుతున్నాడు కాబట్టి, అక్కడిప్రజలు ఎక్కడ నిలదీస్తారో అన్నభయంతో ఇప్పుడు హడావుడిగా మరలా శంఖుస్థా పనచేశాడు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ భోగాపురం విమానాశ్రయ నిర్మాణం జరగనివ్వను అంటూ ఉద్యమాలు చేశాడు. విశాఖపట్నం విమానాశ్రయం పక్కనే వేలఎకరాల భూమిఉంటే, ఎక్కడోభోగాపురంలో చంద్రబాబు రైతులభూముల లాక్కొని శనక్కాయలు బెల్లం పంచినట్టు తనకునచ్చినవారికి పంచేస్తున్నాడని నోటికొచ్చినట్టు మాట్లాడాడు. ఆనా డు అలా మాట్లాడిన వ్యక్తి, నేడు ఏముఖం పెట్టుకొని విమానాశ్రయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశాడని ప్రశ్నిస్తున్నాం. విశాఖ విమానాశ్రయం డిఫెన్స్ ఎయిర్ పోర్ట్, జాతీయస్థాయిలో ఏవైనా ఇబ్బందులు, సమస్యలు, అనుకోని పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు విశాఖ విమా నాశ్రయం డిఫెన్స్ విభాగం అధీనంలోకి వెళ్లిపోతుంది. అప్పుడు దాన్ని వినియోగించుకోవడం సాధ్యంకాదు. అలాంటి ఎయిర్ పోర్ట్‌ని వినియోగించుకోవడం సాధ్యంకాదని భావించే చంద్రబాబు ప్రత్యామ్నాయంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి శంఖుస్థాపనచేశారు. అదికూడా తెలుసుకోకుండా, ఈబుర్ర బుద్ధిలేని ముఖ్యమంత్రి విశాఖ విమానాశ్రయం పక్కన ఉన్నభూమినే తీసుకోవాలని, రైతులభూములు లాక్కొని భోగాపురంలో విమానాశ్రయం నిర్మిస్తే కోర్టుకు వెళ్లి అయినా ఆపుతానని ప్రగల్భాలు పలికాడు. ఆనాడు ప్రతిపక్షంలోఉండి అలా మాట్లాడిన జగన్‌ని నేడు ఏపురుగు కుట్టిందో తెలియదుగానీ, మరలా దానికే శంఖుస్థాపనచేసి, మణిహారం, మకుటం అని నత్తినత్తిగా మాట్లాడాడు. చంద్రబాబు 2019 ఫిబ్రవరిలో శంఖుస్థాపన చేసిన విమానాశ్రయాన్ని 4ఏళ్లలో నిర్మించలేని జగన్, 3ఏళ్లలో నిర్మించేసి డబుల్ డెక్కర్ సర్వీసులు నడిపిస్తాడా అని ప్రశ్నించారు. నవ్విపోదు రుగాక నాకేటి సిగ్గు అన్నట్టుగా ముఖ్యమంత్రి మాటలు, చేతలు ఉన్నాయి. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో సరిగా వంగి కొబ్బరికాయకొట్ట లేని జగన్, దాన్ని 3ఏళ్లలో నిర్మిస్తాననిచెప్పడం సిగ్గుచేటు. విశాఖపట్నం విమానా శ్రయం నగరానికి మధ్యలోఉంటే, భోగాపురం విమానాశ్రయం ఎక్కడో 25కిలోమీటర్ల దూరంలో ఉందన్న జగన్ ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక దూరాన్ని తగ్గిస్తాడా? 4ఏళ్లు దాని ముఖం కూడా చూడకుండా, ఇప్పుడు అధికారం ముగిసిపోయే సమయంలో తూతూ మంత్రంగా ఎవరిప్రయోజనం కోసమే శంఖుస్థాపనచేసి, నిర్మాణం పూర్తిచేసి డబుల్ డెక్కర్ విమానాలు తిప్పతాను అంటున్న ముఖ్యమంత్రి మాటలు వింటుంటే, ప్రజలు నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి. 2019లో చంద్రబాబు అన్ని అనుమతులు క్లియర్ చేసి, విమానాశ్రయ నిర్మాణాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్‌కు జ్ఞానోదయం అయ్యిఉంటే ఇప్పటికే భోగాపురం విమానాశ్రయనిర్మాణం పూర్తై ఉండేది. రాజధాని అమరావతిని జగన్ కాదనుకున్నా అక్కడ జరిగేవి జరుగుతూనే ఉన్నాయి. విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లడానికి 2019 వరకు 8విమాన సర్వీసులు నడిచేవి. జగన్ వచ్చాక కేవలం 2మాత్రమే నడుస్తున్నా యి. విశాఖపట్నం నుంచి ఒకే సర్వీస్ నడుస్తోంది. 6, 7 నెలల్లో ఎన్నికలు వచ్చేట్టున్నాయి. ఎప్పుడు లోపలికి వెళతాడో ఆయనకే తెలియని పరిస్థితి. అలాంటి జగన్ 3ఏళ్లలో భోగాపురం విమానాశ్రయం నిర్మిస్తాడా అని ప్రశ్నించారు. చంద్రబాబు విజన్, ఆలోచనను అందుకోవడం 100 జగన్ల వల్లకూడా కాదు. జగన్ మాటలు తెలివిచూస్తుంటే అతనికి మతిభ్రమించిందేమో అనిపిస్తోంది. చంద్రబాబు విజన్‌ను, ఆలోచనను అందుకోవడం 100 జగన్మోహన్ రెడ్లవల్ల కూడా కాదు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం వెనుక



చంద్రబాబు ఆలోచన, దూరదృష్టి చాలా ఉంది. డిఫెన్స్ ఎయిర్ పోర్ట్ అయిన విశాఖవిమానాశ్రయానికి ప్రత్యామ్నాయంగా మరో విమా నాశ్రయం నిర్మించాలన్న ఆలోచన ఒకటైతే, భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి కేటాయిం చిన స్థలం పక్కనే 500ఎకరాల్లో ఎంఆర్ఒ (మెయింటెనెన్స్ రిపేర్ ఆపరేషన్స్ సెంటర్) నిర్మా ణాన్ని కూడా చేపట్టాలని చూశారు. దానిలో విమానాశ్రయాల నిర్వహణ, మరమ్మతులు వంటివి జరిగేలా ప్లాన్ చేశారు. దానికోసం 500ఎకరాలు పక్కనపెట్టి, అప్పుడే జీ.ఎం.ఆర్ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. దానిపై కూడా జగన్ అప్పట్లో విష ప్రచారం చేశాడు. రజనీకాంత్, పవన్ కల్యాణ్ లు ఏమైనా మాట్లాడితే ఓ నోళ్లు వేసుకొని మొరుగుతున్న వైసీపీనేతలు, మంత్రుల కు గతంలో నాగార్జున విశ్వ విద్యాలయంలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు కనిపించలేదా... వినిపించలేదా? మహిళల్ని కించపరిచేలా మాట్లాడిన రామ్ గోపాల్ వర్మను వదిలేసి, అతనివ్యాఖ్యలతో ఆనందించి, సిగ్గు లేకుండా రజనీకాంత్‌ని అంటారా? రజనీకాంత్ స్టేచర్ ఏమిటి.. ఇక్కడ జగన్ కు ఊడిగంచేసేవాళ్ల స్టేచర్ ఏమిటి? రజనీకాంత్ ఒకశిఖరం, ఆయన రాజకీయ శిఖరమైన చంద్రబాబుని పొగిడితే వైసీపీవాళ్లు జీర్ణించుకోలేక పోతున్నారు. చంద్రబాబు మంచి ఉద్దేశంతో నిర్మించాలనుకున్న భోగా పురం విమానాశ్రయానికి మరలా జగన్ శంఖుస్థాపనచేయడం నిజంగా సిగ్గుపడాల్సిన విషయమే." అని అనిత స్పష్టంచేశారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



నేటి కాలంలో వ్యవసాయ ఖర్చులను దృష్టిలో ఉంచుకొని పంటల వారీగా ప్రభుత్వం మద్దతు ధర పెంచాలి. మొక్క జొన్న పంట ప్రస్తుత ధర రూ.లు 1962/- రైతులకు గిట్టుబాటు కాదని ప్రభుత్వాలు గ్రహించాలి.

- ధూళిపాళ్ల నరేంద్ర, టీడీపి సీనియర్ నేత

## తుమ్మలగుంట గ్రామంలో 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని'



తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట పంచాయితీలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 20వ రోజు కార్యక్రమం కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పడుతున్నారు. నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

## గొల్లపూడిలో అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి



మైలవరం నియోజకవర్గ పరిధి గొల్లపూడిలో శ్రీ గంగానమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహించారు. అనేక గ్రామాల నుండి భక్తులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. అమ్మవారి వారి వారి కోసం సందర్భంగా గొల్లపూడిలో పండగ వాతావరణం నెలకొంది.

## టిడిపి నేతను పరామర్శించిన జగన్ రాజు

ఇటీవల కంటి ఆపరేషన్ తిరుపతిలో చేసుకొని కడప జిల్లా ఒంటిమిట్టలో విశ్రాంతి తీసుకుంటున్న ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కల్లుగీత కార్పోరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్యను రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రాజు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, చలమయ్య, యాదవ్ నాయుడు, మామిడి శ్రీనివాసులు, హరినాథ్ రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, గాలి సుబ్బయ్య, షేక్ రంతుల్లా, షేక్ అజంతుల్లా, సయ్యద్ షా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను వినియోగించుకోవాలి: అనిత



టీడీపీ పార్టీ ఆఫీసులో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంకేతికతను వినియోగించు కోవడంలో టీడీపీ శ్రేణులు ముందు ఉండాలని అనిత అన్నారు. నియోజకవర్గంలో ఏం జరిగినా, సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయాలన్నారు. సాంకేతికతను వినియోగించు కోవడంలో చంద్రబాబు అగ్రస్థానంలో ఉంటారన్నారు. గెలుపు ఓటములు నిర్ణయించడంలో సాంకేతికత ప్రాధాన్యత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతి పార్టీ కార్యాలయం నుండి వచ్చిన వారు నియోజకవర్గ క్లస్టర్.యూనిట్.బూత్ ఇంచార్జ్‌లకు, ఐ టీడీపీ సభ్యులకు ఇతర టీడీపీ శ్రేణులకు శిక్షణా మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతినేలా సిఎం జగన్ వ్యవహారం: బోండా



హిందూ మనోభావాలు దెబ్బతినే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. అసలు నువ్వు మీరు మతాన్ని ఆచరిస్తారు.. ఎవర్ని పూజిస్తారని ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ...

"జగన్ నేలమాళికల్లో దాచిన డబ్బుని బయటికి తీసి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి అవినీతితో సంపాదించిన డబ్బుతో రాజ శ్యామల యాగం చేసుకుంటే మాకు తప్పు లేదు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు సంబంధించిన డబ్బుతో రాజ్యశ్యామల యాగం చేస్తున్నాడు. ఒక తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రెండున్నర కోట్లు తీసుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని లూటీ చేశారు. రాష్ట్రంలో దేవాలయాల సొమ్ముకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక పరిరక్షకుడు మాత్రమే. నువ్వు మరోసారి ముఖ్యమంత్రి అవడం కోసం, రాష్ట్రాన్ని దోచుకు తినడానికి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారు? ఏ దేవాలయాల నుంచి అయితే రాజశ్యామల యాగానికి డబ్బులు తెప్పించుకున్నారో అవి వెంటనే వెనక్కి జమ చేయాలి. హిందూ మనోభావాలు దెబ్బతినే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. అసలు నువ్వు ఏ మతాన్ని ఆచరిస్తావు.. ఎవర్ని పూజిస్తావు? తిరుమల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి హోదాలో సతీసమేతంగా వెళ్లి బట్టలు ఇస్తారు.. గడచిన నాలుగేళ్లలో ఒక్కసారైనా దంపతులుగా మీరు తిరుమలకు వెళ్లిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఏ గుడి కూడా సతీసమేతంగా ఎక్కడ వెళ్లలేదు. శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామి చేత ఇటువంటి యాగాల్ని సొంత డబ్బులతో చేయించుకున్నావ్.. ఆ తర్వాత ఆయన్ను కూడా పక్కన పెట్టావు" అని విమర్శించారు.

సిట్ వ్యవహారంపై కొంత మంది పుడింగులు బయటకు వచ్చి మాట్లాడుతున్నారని వీళ్లు నాలుగేళ్ల నుంచి ఏం చేసారని ప్రశ్నించారు. ఒక్క కేసులో కూడా చార్జిషీట్ వేయలేదన్నారు. రేపో ఎల్లుండో ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ ఖాయమన్నారు. 50 మంది ఎమ్మెల్యేలు సీట్లు వద్దంటున్నారన్నారు. ఎమ్మెల్యేలు పారిపోతున్నారని... సమన్వయకర్తలు కాడిపడేస్తున్నారన్నారు. రాజ శ్యామల యాగం చేసే అర్హత ముఖ్యమంత్రి జగన్‌కి లేదని బోండా ఉమ పేర్కొన్నారు. హిందూ మతాన్ని నమ్మేవారే ఆ యాగం చేయాలని బోండా ఉమ పేర్కొన్నారు. జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావటానికి ప్రజల డబ్బుతో రాజ శ్యామల యాగం చేయటం విడ్డూరమన్నారు. వైసీపీ నేతలు యాగం చేయాలంటే వారి సొంత డబ్బుతో చేయాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్న జగన్ వారి ఆగ్రహానికి గురికాక తప్పదని బోండా ఉమ పేర్కొన్నారు.

## అన్నదాతలను పరామర్శిచేవారే కరవు: దేవినేని

ప్రకృతి విపత్తు అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. అకాల వర్షాలకు రైతులు అతలాకుతలం అయితే పరామర్శించేవారూ కరువయ్యారన్నారు.

లక్షల ఎకరాల్లో కోట్ల పంటకు నష్టం. తడిసి ముద్దయిన ధాన్యం. మొలకెత్తిన మొక్కజొన్న, పసుపు, మిర్చి, అరటి, మామిడి, నాటు పొగాకు ఇతర పంటలకూ నష్టం వాటిల్లిందన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి బాధిత రైతుల ముఖం చూసిన పాపన పోలేదు. కష్టనష్టాలతో బావురుమంటున్న రైతుల ఆవేదన కనబడుతుందా? జగన్ అని ప్రశ్నించారు.

## రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు: సుధీర్‌రెడ్డి



రాబోయే రోజుల్లో ప్రజలే స్థానిక ఎమ్మెల్యేకు బుద్ధి చెబుతారని బొజ్జల సుదీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగి అల్లూరయ్య 309 నకిలీ పట్టాలను తయారుచేసి ఈ ముఠా వెనకాల వీఆర్వో బాలమురళి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అనుచరులు బుల్లెట్ జై శ్యామ్ సలీం మున్నా పట్టణంలో ఉన్న రాజు నగర్ కాలనీ కూడా ఆక్రమించుకున్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి మున్సిపల్ ఉద్యోగి అల్లూరైని అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ ముఠా వెనకాల ఎంత మంది ఉన్నా కూడా వాళ్ళ మీద పోలీసు వారు చర్యలు తీసుకోవాలని మీడియా ముఖ్యంగా వెల్లడించారు. బొజ్జల సుధీర్ రెడ్డి బాబాయ్ హరినాథ్ రెడ్డి చనిపోవడంతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మా బొజ్జల కుటుంబాన్ని అన్న తమ్ముళని ఎమ్మెల్యే రాజకీయం చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదని రాబోయే రోజుల్లో ప్రజలే ఎమ్మెల్యేకి బుద్ధి చెప్తారని ఆయన తీవ్రంగా భజ్జల సుధీర్ రెడ్డి ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, తెలుగుదేశం నాయకులు బుజ్జి, శ్రీనివాసులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం

https://www.telugudesam.org/

'మా రాష్ట్రం మండిపోతోంది. సహాయం చేయండి' ఘర్షణలు జరగడంతో రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. ఆర్మీ శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నాలుగువేల మంది ప్రజలు ఆశ్రయం పొందుతున్నారు. - మేరీకోమ్



# మంటల్లో మణిపూర్

## ఇంఫాల్‌లో తాజా హింస | సైన్యం రాక, ఉద్రిక్తత



ఇంఫాల్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పిలో హింస చెలరేగడంతో బుధవారం రాత్రి మణిపూర్‌లోని ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. తీవ్రరూపం దాల్చిన హింసను అదుపు చేసేందుకు సైన్యం, అస్సాం రైఫిల్స్‌ను రంగంలోకి దించారు. షెడ్యూల్డ్ తెగ హోదాపై కోర్టు ఆదేశాలపై గిరిజన సంఘాల నిరసనల మధ్య మణిపూర్‌లో హింసాకాండ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం సైన్యం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. ఇంఫాల్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పిలలో హింస చెలరేగడంతో బుధవారం రాత్రి మణిపూర్‌లోని ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. మణిపూర్ ప్రభుత్వం రాష్ట్రంలో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. పెరుగుతున్న హింసను అదుపు చేసేందుకు ఆర్మీ, అస్సాం రైఫిల్స్‌ను రంగంలోకి దింపారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ఆర్మీ, అస్సాం రైఫిల్స్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. హింసాకాండతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 7,500 మందిని పైగా సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో ఆశ్రయానికి తరలించారు. షెడ్యూల్డ్ తెగ హోదా కోసం గిరిజనేతర మెయిటీస్ కమ్యూనిటీ చేస్తున్న డిమాండ్‌కు వ్యతిరేకంగా బుధవారం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ (ఏటీఎస్‌యూఎం) చురచంద్‌పూర్ జిల్లాలోని టోర్‌బంగ్ ప్రాంతంలో 'గిరిజన సంఘీభావ యాత్ర'కు పిలుపునిచ్చింది. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య హింస చెలరేగడంతో వేలాది మంది ర్యాలీలో పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్ మేరీ కోమ్ తన రాష్ట్రం కాలిపోతున్నదని ట్విట్టర్‌లో రాశారు. ప్రభుత్వం, మీడియా సంస్థల నుంచి సహాయం కోరారు. 'పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎవరూ సురక్షితంగా లేరు. మేము శాంతి, సామరస్యాన్ని కోరుకుంటున్నామని అన్నారు. మణిపూర్ జనాభాలో మెయిటీ కమ్యూనిటీ 53% ఉన్నారు. ప్రధానంగా మణిపూర్ లోయలో నివసిస్తున్నారు. మయన్మారీస్, బంగ్లాదేశీయులచే పెద్ద ఎత్తున అక్రమ వలసలు దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులనెదుర్కొంటున్నామని మెయిటీల వాదన. ప్రస్తుత చట్టం ప్రకారం, రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో మెయిటీలు స్థిరపడేందుకు వీలు లేదు. ఆందోళనకారులు ప్రభుత్వ కార్యాలయానికి నిప్పు పెట్టారు.

జాతీయ పౌర రిజిస్టర్ కోసం మణిపూర్‌లో భారీ నిరసనలు చేపట్టారు. మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ బుధవారం ఒక కార్యక్రమంలో ప్రసంగించాల్సిన వేదికను ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపు చేసేందుకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి అదనపు భద్రతా బలగాలు రంగంలోకి దింపారు. రాష్ట్రంలోని అస్థిర పరిస్థితుల దృష్ట్యా, గిరిజనేతర ప్రాబల్యం ఉన్న ఇంఫాల్ వెస్ట్, కక్చింగ్, తౌబల్, జిరిబామ్, బిష్ణుపూర్ జిల్లాలు, గిరిజనులు అధికంగా ఉండే చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి, తెంగ్నౌపాల్ జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు.

# రెజ్లర్లతో పోలీసుల బాహాబాహీ: ఉద్రిక్తత



న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న రెజ్లర్లకు, కొంతమంది పోలీసు సిబ్బందికి మధ్య ఘర్షణ చెలరేగింది. నిరసనకారుల తలకు గాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే సోమనాథ్ భారతి సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు బుధవారం రాత్రి తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో ప్రసారం అవుతున్న వీడియోలో, కొంతమంది నిరసనకారులు మద్యం మత్తులో ఇద్దరు రెజ్లర్లపై దాడి చేశారని ఆరోపించారు వినిపిస్తోంది. వీడియోలో నిందితుడు పోలీసు కూర్చున్నట్లు కనిపిస్తుండగా, అతని సహోద్యోగులు మూగ ప్రేక్షకులుగా ఉన్నారని నిరసనకారులు ఆరోపించారు. డిప్యూటీ కమిషనర్ పోలీస్ (న్యూఢిల్లీ) ప్రణవ్ తాయల్ మాట్లాడుతూ భారతి అనుమతి లేకుండా నిరసన స్థలానికి ఫోల్డింగ్ బెడ్స్‌తో వచ్చారని తెలిపారు. తరువాత బెడ్స్ గురించి అడిగినప్పుడు మద్దతుదారులు దూకుడుగా ప్రవర్తించడమే గాక ట్రక్కు నుంచి బెడ్స్‌ను పొందడానికి ప్రయత్నించారు. తదనంతరం వాగ్వాదం జరిగింది. దీని తరువాత భారతితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారి తెలిపారు. మాజీ రెజ్లర్ రాజ్‌వీర్ పీటీఐతో మాట్లాడుతూ వర్షానికి పరుపులు తడిసిపోవడంతో నిద్రించడానికి మడత మంచాలు తీసుకొచ్చామని, పోలీసులు అనుమతించలేదని తెలిపారు. మద్యం మత్తులో ఉన్న పోలీసు ధరమేంద్ర వినేష్ ఫోగట్‌ను దుర్భాషలాడారని, తమతో గొడవకు దిగారని ఆరోపించారు. బజరంగ్ పునియా బావమరిది దుష్యంత్, రాహుల్ తలకు గాయాలయ్యాయి. పోలీసులు డాక్టర్లను కూడా అక్కడికి చేరుకోనివ్వలేదు.

## పతకాలిచ్చేస్తాం: రెజ్లర్ల ప్రకటన

ఢిల్లీ పోలీసుల అనుచిత ప్రవర్తనతో ఆగ్రహం వ్యక్తం చేసిన రెజ్లర్లు గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పోలీసుల నీచమైన ప్రవర్తనతో బాధపడి నిరసనకు దిగిన రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా గురువారం తమ పతకాలు, అవార్డులను తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. న్యాయం కోసం తాము డిమాండ్ చేస్తుంటే అవమానాలకు గురిచేస్తున్నపుడు ఈ గౌరవం తమకెందుకని రెజ్లర్లు ప్రశ్నించారు. ఓ మైనర్ సహా ఏడుగురు రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 23వ తేదీ నుంచి రెజ్లర్లు దేశ రాజధాని నగరమైన ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిరసనకు దిగారు.

## ఇద్దరు ఉగ్రవాదుల హతం



గురువారం ఉదయం బారాముల్లా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జమ్మూ కశ్మీర్ పోలీసులు ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారు. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టామని, వారి నుంచి ఏకే -47 రైఫిల్, పిస్టల్ సహా నేరారోపణ చేసే పదార్థాలు, ఆయుధాలువ మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ఉగ్రవాదుల ఉనికి గురించి పోలీసు, భద్రతా బలగాల సంయుక్త బృందం ఇన్‌పుట్ అందుకున్న తర్వాత వానిగమ్ పయీన్ క్రీరి డ్రాచ్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో, అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు భద్రతా బలగాలు ప్రతీకార కాల్పులు ప్రారంభించారు.

## ఆర్మీ చోపర్ కూలి ఇద్దరికి గాయాలు

ముగ్గురు ప్రయాణిస్తున్న అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ ధ్రువ్ గురువారం జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో కుప్పకూలింది. నివేదికల ప్రకారం కనీసం ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు. గత రెండు నెలల్లో ఏఎల్‌హెచ్ ధ్రువ్‌కు సంబంధించిన మూడో సంఘటన ఇది. శోధన, రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. పూర్తి వివరాలందాల్సి ఉంది.

## కనిమొళి ఎన్నికపై పిటిషన్ రద్దు



2019లో తమిళనాడులోని తూత్తుకుడి నియోజకవర్గం నుంచి డీఎంకే ఎంపీ కనిమొళి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు కొట్టివేసింది. తనపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయడానికి నిరాకరించిన మద్రాసు హైకోర్టు ఆదేశాలను కనిమొళి సవాల్ చేశారు. ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేసింది. అప్పీల్‌కు అనుమతినిస్తూ జస్టిస్ న్యాయమూర్తులు అజయ్ రస్తోగి, జస్టిస్ బేల ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. కనిమొళి ఎన్నికల అఫిడవిట్‌లో కుటుంబ ఆస్తులను వెల్లడిస్తూ తన భర్త శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ను పేర్కొనడంలో విఫలమయ్యారనే కారణంతో ఎ సనాతన కుమార్ అనే ఓటరు కనిమొళి ఎన్నికను సవాలు చేశారు. కనిమొళి లోక్‌సభకు ఎన్నిక కావడాన్ని సవాల్ చేస్తూ ఓటరు, బీజేపీ నాయకురాలు వేర్వేరుగా దాఖలు చేసిన రెండు ఎన్నికల పిటిషన్లను కొట్టివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు గతంలో తిరస్కరించింది. ఎన్నికల పిటిషన్‌ను తప్పనిసరిగా దాని తార్కిక ముగింపునకు తీసుకెళ్లాలని పేర్కొంది. కనిమొళి పిటిషన్‌ను కొట్టివేస్తూ, నామినేషన్‌ను సక్రమంగా ఆమోదించలేదని తన వాదనను రుజువు చేయడానికి ఎన్నికల పిటిషనర్‌కు మార్షల్ సాక్ష్యాలను తప్పనిసరిగా ఇవ్వాలని హైకోర్టు పేర్కొంది. బీజేపీకి చెందిన తన సమీప ప్రత్యర్థి తమిళిసై సౌందరరాజన్ (ప్రస్తుతం తెలంగాణ గవర్నర్)పై కనిమొళి విజయం సాధించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రష్యా అధ్యక్షుడిపై జరిగిన హత్యాయత్నం ద్వారా ఉక్రెయిన్ ఉగ్రచర్యలకు దిగింది. ఇలాంటి పరిస్థితుల్లో రష్యా ముందు ఒకేఒక్క ఆప్షన్ ఉంది. అది జెలెన్స్కీని మట్టుబెట్టడమే. ఇక ఆ హిట్లర్ లొంగిపోవాల్సి అవసరం లేదు. - మెద్వెదేవ్

# పుతిన్‌పై హత్యాయత్నం?

క్రెమ్లిన్‌పై రెండు డ్రోన్లు
అధ్యక్షుడు బంకర్లోకి తరలింపు
రష్యా ఆరోపణలు కట్టుకథలు: ఉక్రెయిన్
ఆ సాకుతో మరిన్ని దాడులకు రష్యా కుట్ర

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం ఆరోపణల నేపథ్యంలో ఆయన్ని సురక్షితమైన బంకర్‌లోకి మార్చారు. క్రెమ్లిన్ భవనంపైకి మంగళవారం రాత్రి రెండు డ్రోన్లు దూసుకొచ్చాయని, వాటిని మార్గమధ్యంలోనే కూల్చేశామని రష్యన్ అధికారులు తెలిపారు. అయితే, ఆ సమయంలో ఆ భవనంలో పుతిన్ లేరని వారు చెప్పారు. ఎందుకైనా మంచిదని ఆయన నివాసాన్ని రహస్య బంకర్‌లోకి మార్చారు. వెంటనే ఆయన్ని ఆ బంకర్‌లోకి తరలించారు. అయితే, ఈ కథనాన్ని ఉక్రెయిన్ కట్టుకథగా అభివర్ణించింది. తమ ప్రాంతాలను రక్షించుకోవడమే తమ లక్ష్యమని, పుతిన్‌ను అంతమొందించడం తమ లక్ష్యం కాదని ఉక్రెయిన్ ప్రభుత్వం దాడి గురించి తమకు తెలియదని కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడి భవనంపై దాడిచేయాలని రష్యా పార్లమెంట్ పిలుపునిచ్చింది. పుతిన్‌పై హత్యాయత్నానికి దిగిన ఉక్రెయిన్‌పై కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని రష్యన్ అధికారులు



హెచ్చరించారు. పుతిన్‌ను లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రివేళ ఉక్రెయిన్ ఈ దాడికి పాల్పడిందని మాస్కో అధికారులు చెబుతున్నారు. ఈ ఆరోపణను రష్యా ప్రభుత్వం బుధవారం చేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాలో భారీ ప్రాణనష్టం సంభవించిందని మంగళవారం అమెరికా ప్రకటించింది. దాదాపు లక్షమంది ప్రాణాలు కోల్పోయారని,వారిలో 20 వేల మంది సైనికులున్నారని అమెరికా అంచనా వేసింది. కాగా, క్రెమ్లిన్ భవనంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి దిగిన సమయంలో పుతిన్ భవనంలో లేరని, క్రెమ్లిన్‌కు ఎటువంటి నష్టం సంభవించలేదని రష్యన్ అధికారులు ప్రకటించారు. కైవ్ ఉగ్రవాద పాలనను అంతమొందించేందుకు అన్ని రకాల ఆయుధాలను ఉపయోగించాలని రష్యా డూమా, పుతిన్ మిత్రపక్షం స్పీకర్ వ్యాచెస్లావ్ వోలోడిన్ సూచించారు. పెద్ద నేరాలపై దర్యాప్తు చేస్తున్న రష్యా పరిశోధనా కమిటీ ఒక ప్రకటనలో ఉగ్రవాదంపై క్రిమినల్ కేసు ప్రారంభించినట్లు తెలిపింది. కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆరోపణలను ఖండించారు. ఈ వంకతో ఉక్రెయిన్‌పై మరింత పెద్దయెత్తున దాడులకు రష్యా పాల్పడే అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పుతిన్ క్రెమ్లిన్ భవనంలో నివసించరని, అటువంటప్పుడు రాత్రివేళ దాడుల్లో పుతిన్ తమ లక్ష్యమెలా అవుతాడని ఉక్రెయిన్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. కాగా, క్రెమ్లిన్ నివేదించిన సంఘటనకు సంబంధించి ఎటువంటి ఆధారాలు సమర్పించలేదు.

## భారత్‌లో పర్యటనకే కింగ్ చార్లెస్ మొగ్గు

భారత్‌లో పర్యటన అంటేనే బ్రిటన్ రాజు చార్లెస్ 3 ఆసక్తి కలిగివున్నారని భారత సంతతి సహచరుడు లార్డ్ కరణ్ బిలిమోరియా తెలిపారు. తన విదేశీ పర్యటనల్లో భారత పర్యటనతో కూడిన కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా పట్టాభిషేకానికి ముందుగానే ఆయన సూచించారని కరణ్ చెప్పారు. చార్లెస్ xxx పట్టాభిషేకం శనివారం జరగనుంది. పట్టాభిషేకానికి ముందు ప్రత్యేక రిసెప్షన్‌లో భాగంగా మంగళవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో పార్లమెంటేరియన్ల బృందంతో సంభాషించిన సందర్భంగా లార్డ్ బిలిమోరియా మాట్లాడుతూ, భారత్-యుకె సంబంధాల అంశాన్ని లేవనెత్తడానికి, 74-ని అభ్యర్థించడానికి తనకు అవకాశం ఉందని చెప్పారు.

## రువాండాలో భారీ వర్షాల 115 మంది మృతి



కుండపోత వర్షాలతో ఆ ఉత్తర, పశ్చిమ రువాండాలో వరదలకు కనీసం 115 మంది మరణించారు. ప్రభుత్వ ప్రసార ప్రసారకర్త ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.
మంగళవారం రాత్రి కురిసిన వర్షాల వల్ల వివిధ రాష్ట్రాలు విపత్తులో మునిగిపోయాయని రువాండా బ్రాడ్‌కాస్టింగ్ ఏజెన్సీ బుధవారం తన వెబ్‌సైట్‌లో తెలిపింది.ఇటీవలి కాలంలో ఇంత ఘోరవిపత్తు ఎదురుకాలేదని ప్రభుత్వ-మద్దతు గల న్యూ టైమ్స్ వార్తాపత్రిక నివేదించింది. ట్విట్టర్ ఖాతాలోని చిత్రాలు బురద నదులలో మునిగిపోయిన ఇళ్ళు, కొండచరియలు విరిగిపడటంతో నీళ్లతో నిండిన రోడ్లు, వరదలు పాలాలున్నాయి.
వరద నీరు ఇంకా పెరుగుతోందని, మరింత మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లవచ్చునని బ్రాడ్‌కాస్టర్ చెప్పారు. కివు సరస్సు సరిహద్దులో ఉన్న పశ్చిమ ప్రావిన్స్‌లో ఎక్కువ మరణాలు సంభవించాయని, వరద నీరు ఇళ్లు, మౌలిక సదుపాయాలను కొట్టుకుపోయిందని మరియు రహదారి మూసివేతకు దారితీసిందని పేర్కొంది.

## క్రైస్తవంలోకి మారినందుకు ఆరుగురికి మరణశిక్ష

ఆరుగురు లిబియన్లు క్రైస్తవ మతంలోకి మారినందుకు మరణశిక్షను ఎదుర్కొంటున్నారు. పౌర సమాజం, మానవ హక్కుల సంస్థలను చట్టాలు చూపుతూ మౌనం వహించేలా చేస్తున్నారు. దేశం పశ్చిమ ప్రాంతానికి చెందిన అమాజిగ్ లేదా బెర్బర్స్ సహా లిబియాలోని మైనారిటీ జాతి సమూహాలకు చెందిన కొంతమందిని మార్చిలో భద్రతా దళాలు విడివిడిగా అదుపులోకి తీసుకున్నాయి. ఒక %ఖూ% పౌరుడిని గత నెలలో లిబియా అంతర్గత భద్రతా సంస్థ అరెస్టు చేసింది, కానీ తరువాత విడుదల చేయడంతో దేశం విడిచిపెట్టాడు. ఆరుగురు లిబియన్లపై శిక్షాస్మృతిలోని ఆర్టికల్ 207 కింద అభియోగాలు మోపారు. రాజ్యాన్ని కూలదోయడం, అన్యమత పుస్తకాలు కలిగి ఉన్న ఎవరినైనా లక్ష్యంగా చేసుకునేందుకు ఈ ఆర్టికల్ ఉపయోగపడుతుంది. వీక్షణలను ప్రసారం చేసే ప్రయత్నాన్ని శిక్షిస్తుంది. ఈ శిక్షాస్మృతికింద ఆ ఆరుగురికి మరణశిక్ష విధించారు.

## ఫ్రీజర్లో శవం, పెన్షన్ సొమ్ముతో జల్సా!

ఒక పెన్షనర్ బాడీని ఫ్రీజర్‌లో ఉంచి ఆ పెన్షన్‌తో జల్సాచేస్తున్న బ్రిటన్ వ్యక్తి ఉదంతం బయటపడింది. అలా పెన్షనర్ మృతదేహాన్ని దాదాపు రెండేళ్లపాటు ఫ్రీజర్‌లో ఉంచినట్లు అతను కోర్టులో అంగీకరించాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2018లో జాన్ వైజ్ రైట్ అనే 71 ఏళ్ల వ్యక్తి మరణించాడు. డామియన్ జాన్సన్ (52) అనే వ్యక్తి ఆ శవాన్ని తన ఫ్రీజర్లో ఉంచి రైట్‌కు వచ్చే పెన్షన్‌తో హాయిగా షాపింగ్ చేయడం ప్రారంభించాడు. రైట్ మరణానికి కారణం ఇంకా నిర్ధారించకపోయినా ఇద్దరూ బర్మింగ్‌హామ్ డౌన్‌టౌన్ క్లీవ్‌ల్యాండ్ టవర్, హొలీవెల్ హెడ్‌లోని ఒక ఫ్లాట్‌లో నివసిస్తున్నప్పుడు ఈ నేరం జరిగిందని భావిస్తున్నారు. అతను షాపింగ్‌కు ఉపయోగించే డబ్బు వాస్తవంగా చట్టప్రకారం తనదేనని జాన్సన్ వాదించేవాడు. ఇలా మూడుసార్లు నేరాల నుంచి తప్పించుకోగలిగాడు. కానీ క్యాష్ మెషీన్ల నుంచి డబ్బును విత్‌డ్రా చేయడానికి, వస్తువులకు చెల్లించడానికి, 2018 సెప్టెంబర్ 23న తన సొంత ఖాతాకు డబ్బును బదిలీ చేయడానికి రైట్ బ్యాంక్ కార్డ్‌ను ఉపయోగించడం గురించి తప్పుడు ప్రాతినిధ్యం ద్వారా నేరాల నుంచి చాకచక్యంగా బయటపడ్డాడు. అయితే , నేరాన్ని ఎల్లకాలం దాయడం చాలా కష్టం. 2020 మే 7వరకు అతని మోసం నిరాటంకంగా కొనసాగింది. మోసం బయటపడడంతో ప్రస్తుతం జాన్సన్ న్యాయపరమైన చిక్కుల్ని ఎదుర్కొంటున్నాడు. వచ్చే సెప్టెంబర్ ఏడున విచారణను ఎదుర్కోవలసి ఉంది.

## బ్రెజీలియా మాజీ అధ్యక్షుడు ఇంట్లో సోదాలు



బ్రెజిల్ పోలీసులు మాజీ ప్రెజ్ బోల్సోనారో ఇంటిపై దాడి చేశారు. వ్యాక్సిన్ దర్యాప్తులో సహాయకులను అరెస్టు చేశారు. కోవిడ్ వ్యాక్సిన్‌ను ఎప్పటికీ పొందనని ప్రతిజ్ఞ చేసిన బోల్సోనారో అనే కఠినమైన కరోనా వైరస్ సంశయవాది టీకాలు వేయించుకున్నట్లు ఆరోగ్య రికార్డుల్లో ఉన్న విషయం గత ఫిబ్రవరిలో బయటపడింది. బ్రెసిలియాలోని తన ఇంటిపై దాడిని బోల్సోనారో ధ్రువీకరించారు .మరియు తాను ఎప్పుడూ కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోలేదని పునరుద్ఘాటించారు. నకిలీ పత్రాలను రూపొందించడంలో ఎలాంటి పాత్ర లేదని ఆయన ఖండించారు. టీకా రికార్డులపై దర్యాప్తులో భాగంగా ఆయన సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డిసెంబర్ చివరలో అధ్యక్షుడిగా ఉన్న చివరి వారాల్లో బోల్సోనారో టీకా రికార్డులను తారుమారు చేసినట్లు రుజువులు కనుగొన్నారు. యునైటెడ్ స్టేట్స్‌కు వెళ్లే ముందు విదేశీ సందర్శకులకు టీకాలు వేయించుకోవాలి. ఓటరు అణచివేత, బ్రెజిలియన్ ఎన్నికల చట్టబద్ధతపై అతని దాడులు, విదేశీ బహుమతుల అపహరణతో సహా మాజీ తీవ్రవాద నాయకుడిని ఒత్తిడికి గురిచేసిన అనేక వాటిలో టీకా పరిశోధన ఒకటి. బోల్సోనారో ఆ కేసుల్లో ఎలాంటి తప్పు చేయలేదని ఖండించారు.

## ఖేర్సన్‌పై దాడి: 21 మంది మృతి

పుతిన్‌పై హత్యాయత్నం రష్యా చేసిన ఆరోపణలు 24 గంటలు గడవక ముందే కైవ్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిని తీవ్రతరం చేసింది. స్థానిక మీడియా ప్రకారం, కైవ్‌లో రెండు పేలుళ్లు వినిపించాయి. ఖెర్సన్‌లోని ఒక సూపర్ మార్కెట్, రైల్వే స్టేషన్‌పై కూడా దాడి చేయడంతో కనీసం 21 మంది మరణించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత్‌లో గూగుల్ పిక్సెల్ 7ఏ మే 11న లాంఛ్ కానుంది. పిక్సెల్ 6ఏకు కొనసాగింపుగా రానున్న అప్‌కమింగ్ 5జీ ఫోన్ లాంఛ్ డేట్‌ను గూగుల్ ప్రకటించింది. భారత్‌లో పిక్సెల్ 7ఏ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనుంది.



# ఫోన్‌కు అతిగా చార్జింగ్ పెడుతున్నారా?

ఫోన్ బ్యాటరీ పేలిపోయే ఘటనలు ఇటీవల ఎక్కువవుతున్నాయి. ఫోన్ బ్యాటరీ అతిగా ఛార్జింగ్ కావటం ఇలాంటి ఘటనలకు దారితీస్తుంటుంది. మొబైల్ ఫోన్‌ను చూస్తుండగా ముఖం మీదే పేలిపోవటంతో ఇటీవల కేరళలో ఎనిమిదేళ్ల అమ్మాయి మరణించటం ఆందోళన రేకెత్తించింది. ఫోన్‌ను మరీ ఎక్కువగా వాడటం వల్ల అది వేడెక్కి పేలిపోయినట్టు తెలుస్తోంది. ఇటీవలే ఆ ఫోన్ బ్యాటరీని మార్చారని. ఇది ప్రమాదానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. బ్యాటరీలోని కణాలు ఛార్జింగ్ అయ్యే క్రమంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం వస్తున్న ఫోన్లు, బ్యాటరీలు పలు దశల్లో రక్షణ వ్యవస్థలను కలిగి ఉంటున్నప్పటికీ అతిగా వేడెక్కితే పేలిపోయే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి ఎండాకాలంలో వీటి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. ఫోన్‌కు నేరుగా ఎండ తగలకుండా చూసుకోవాలి. వేడిని పుట్టించే వాటికి దూరంగా ఉంచాలి. ఫోన్‌ను కారులో గానీ డ్యాష్‌బోర్డు మీద గానీ విడిచి వెళ్లొద్దు. ఎండ బాగా కాసే రోజుల్లో ఇది మరింత ముఖ్యం. ఛార్జింగ్ అవుతున్నప్పుడు ఫోన్‌తో మాట్లాడొద్దు. వేడి వాతావరణంలో దీన్ని అసలే విస్మరించొద్దు. ఛార్జింగ్ చేసినప్పుడు చల్లబడిన తర్వాతే ఫోన్‌తో మాట్లాడాలి. అధీకృత కంపెనీలు తయారుచేసిన ఛార్జర్లు, కేబుళ్లు మాత్రమే వాడాలి. చవక, నకిలీ ఛార్జర్లతో ఫోన్ బాగా వేడెక్కే ప్రమాదముంది. ఇతరత్రా సమస్యలకూ కారణం కావొచ్చు. ఇవి ఫోన్ పేలిపోవటానికి దారితీయొచ్చు. ఇప్పుడు చాలా ఫోన్లు పూర్తిగా ఛార్జ్ అయ్యాక వాటంతటవే ఛార్జ్ చేసుకోవటం ఆపేస్తున్నాయి. అయినా కూడా ఫోన్‌ను మరీ ఎక్కువగా ఛార్జ్ చేయకపోవటమే మంచిది. ఛార్జ్ అయ్యాక ఛార్జర్‌ను ప్లగ్‌లోంచి బయటకు తీయటం ఉత్తమం. ఫోన్ మరీ వేడెక్కుతున్నట్టు గమనిస్తే టర్న్ ఆఫ్ చేయాలి. పూర్తిగా చల్లబడ్డాకే తిరిగి వాడుకోవాలి. ఫోన్ సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి. దీంతో బగ్స్ ఫిక్స్ అవుతాయి. సెక్యూరిటీ పెరుగుతుంది. దీంతో అతిగా వేడెక్కటం వంటి సమస్యలను తప్పించుకోవచ్చు. ఛార్జింగ్ అవుతున్నప్పుడు ఫోన్‌ను దిండు వంటి మెత్తటి వస్తువుల కింద పెడితే అతిగా వేడెక్కి మంట అంటుకునే ప్రమాదముంది.



సమాచారం



## రికార్డు స్థాయి యూపీఐ పేమెంట్స్

ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) లావాదేవీలు రికార్డు అయ్యాయి. గత నెలలో 890 కోట్ల లావాదేవీలు జరిగితే వాటి విలువ రూ.14.07 లక్షల కోట్లు. మార్చితో పోలిస్తే విలువలోనూ, లావాదేవీల పరిమాణంలోనూ స్వల్పంగా వృద్ధిరేటు నమోదైంది. మార్చిలో 870 కోట్ల లావాదేవీలు జరిగితే వాటి విలువ రూ.14.05 లక్షల కోట్లు. గత నెల చివరి మూడు రోజుల్లోనే దాదాపు రూ.1.37 లక్షల కోట్ల విలువైన 100 కోట్ల లావాదేవీలు నమోదు కావడం ఆసక్తికర పరిణామం. 2022 ఏప్రిల్‌తో పోలిస్తే గత నెలలో ట్రాన్సాక్షన్ల విలువ ప్రకారం 59 శాతం, పరిమాణంలో 44 శాతం పురోగతి రికార్డయింది. గతేడాది ఏప్రిల్‌లో 558 కోట్లకు పైగా లావాదేవీలు నమోదైతే రూ.9.8 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఇదిలా ఉంటే గత నెలలో దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల వద్ద టోల్ ప్లాజాల వద్ద ఫాస్టాగ్ ట్రాన్సాక్షన్లు స్వల్పంగా తగ్గాయి.

సమాచారం

## మేలో మార్కెట్లోకి వచ్చే స్మార్ట్ ఫోన్లు!

కొంత కాలంగా స్మార్ట్ ఫోన్ల సేల్స్ తగ్గుముఖం పడుతున్నా.. మొబైల్ ఫోన్ల తయారీ సంస్థలు కస్టమర్ల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తకొత్త ఫీచర్లతో సరికొత్త మోడల్ ఫోన్లు తీసుకొస్తున్నాయి. మే నెలలో మరికొన్ని స్మార్ట్ ఫోన్లు మార్కెట్లోకి రానున్నాయి. ఆ జాబితాలో పోకో ఎఫ్5, శాంసంగ్ గెలాక్సీ ఎఫ్54, వన్ ప్లస్ నార్డ్3, గూగుల్ పిక్సెల్ 7ఏ, గూగుల్ పిక్సెల్ ఫోల్డ్, రియల్ మీ 11 ప్రో అండ్ ప్రోం తదితర ఫోన్లు లాంచ్ కానున్నాయి. రియల్ మీ ప్రత్యేకంగా తన ఫోన్ 11 ప్రోలో 200 మెగా పిక్సెల్ కెమెరా ఫీచర్ అందుబాటులోకి తెస్తున్నది. ఈ ఫోన్లన్నీ విభిన్న సెగ్మెంట్ల పరిధిలోకి వస్తాయి. మీ బడ్జెట్‌కనుగుణంగా బెస్ట్ ఫోన్ సొంతం చేసుకోవచ్చు.




## ఏఐ ముప్పుపై చర్చించేందుకు టెక్ దిగ్గజాల భేటీ

చాట్‌జీపీటీ, మైక్రోసాఫ్ట్ బింగ్, గూగుల్ బార్డ్ వంటి ఏఐ జనరేటివ్ టూల్స్ ప్రాచుర్యం పొందుతున్న క్రమంలో టెక్ ప్రపంచంలో ఈ టూల్స్‌పై హాట్ డిబేట్ సాగుతోంది. ఈ టెక్నాలజీల దుర్వినియోగం, కొలువుల కోత సహా ఏఐ టూల్స్‌తో ఎదురయ్యే పెనుముప్పులపైనా సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఏఐ టూల్స్‌పై వ్యక్తమవుతున్న ఆందోళనలపై చర్చించేందుకు టెక్ దిగ్గజాలు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌తో భేటీ అయ్యేందుకు సన్నద్ధమయ్యారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఓపెన్‌ఏఐ అధిపతి శామ్ అల్ట్‌మాన్ సహా పలువురు టెక్ దిగ్గజాలు కమలా హ్యారిస్‌తో పాటు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపనున్నారు. మరోవైపు టెక్ కంపెనీల ఉత్పత్తులు ప్రజా బాహుళ్యంలోకి వెళ్లేముందు అవి సురక్షితమైనవిగా ఉండేలా చూసేందుకు టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమయ్యేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వారిని ఆహ్వానించారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఏఐ పరిశోధనను ఈ ఏడాది నిలిపివేయాలని టెక్ దిగ్గజాలు ఎలన్ మస్క్, యాపిల్ సహ వ్యవస్థాపకులు స్టీవ్ వోజ్నిక్ వంటి టెక్ అధిపతులు లేఖ రాసిన



క్రమంలో ఏఐపై అత్యున్నత స్థాయిలో చర్చ ఊపందుకుంది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, టెక్ సీఈవోల మధ్య గురువారం సమావేశం జరగనుందని సమాచారం. ఈ భేటీకి బైడెన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జెఫ్ జింట్స్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ బ్రూస్ రీడ్, జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్, జాతీయ ఆర్థిక మండలి డైరెక్టర్ లేల్ బ్రినార్డ్, వాణిజ్య మంత్రి గినా రైమండో తదితరులు హాజరవుతారు. ఏఐపై నియంత్రణల గురించి కూడా అమెరికన్ అధికారులతో టెక్ సీఈవోలు చర్చిస్తారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



గతేడాది 'లైగర్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విజయ్‌కు ఆ చిత్రం నిరాశను మిగిల్చింది. ప్రస్తుతం 'ఖుషి'లో నటిస్తున్నాడు. ఇందులో విజయ్‌తో అగ్ర కథానాయిక సమంత ఆడిపాడనుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానులు భారీగా అంచనాలు పెట్టుకున్నారు.



**16** ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటిస్తున్న ఇతిహాసిక ఆదిపురుష్ సినిమా జూన్ 16న విడుదలకు సిద్ధమవుతున్నది.



## హద్దు దాటితే బాధ కలిగిస్తాయి..

'గద్దలకొండ గణేష్'లో ప్రత్యేక గీతంతో మెప్పించిన డింపుల్ హయాతి త్వరలోనే 'రామబాణం'తో థియేటర్లో సందడి చేయడానికి సిద్ధమైంది. ఈ సందర్భంగా గోపీచంద్, డింపుల్ హయాతిలు మీమర్స్ అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానం చెప్పారు. సోషల్‌మీడియాలో వచ్చే ట్రోల్స్, మీమ్స్‌పై మీ అభిప్రాయమేమిటని అడగ్గా.. ట్రోల్స్‌ను తాను పెద్దగా పట్టించుకోనని, మీమ్స్ చేసే వాళ్లతో చాలా జాగ్రత్తగా ఉండాలంటూ నవ్వుతూ సమాధానం చెప్పారు హీరో గోపీచంద్. ఇక ఇదే విషయంపై డింపుల్ మాట్లాడుతూ.."నేను మీమ్స్‌ను బాగా ఎంజాయ్ చేస్తాను. మా ఫ్రెండ్స్‌కు షేర్ చేసి నవ్వుకుంటాం. కానీ ఇలాంటివన్నీ ఒక పరిధి వరకే బాగుంటాయి. ఆ హద్దు దాటితే బాధ కలిగిస్తాయి. నేను సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లో ట్రోల్స్‌ను ఎలా హ్యాండిల్ చేయాలో అర్థం కాలేదు. ఇప్పుడు అలాంటి వాటిని చూసిచూడనట్లు వదిలేస్తున్నాను. మేమూ మనుషులమే కదా మాకూ బాధ ఉంటుంది" అని చెప్పింది.



## ఇంకా విషమంగానే శరత్ బాబు ఆరోగ్యం

ప్రముఖ సినీనటుడు శరత్ బాబు ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను ఏఐజీ ఆసుపత్రి ఖండించింది. ఆయన మరణించారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని పేర్కొంది. ఆయన ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని, ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స జరుగుతోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వివిధ విభాగాలలో నిపుణులైన వైద్య బృందం శరత్ బాబు ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు విడుదల చేసిన బులెటిన్‌లో ఆసుపత్రి ఆకాంక్షించింది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## అత్యధిక పారితోషికాల్లో రొనాల్డో టాప్

అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఆటగాళ్లలో ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో అగ్రస్థానంలో ఉన్నట్టు ఫోర్బ్స్ పత్రిక వెల్లడించింది. ఇటీవల సౌదీ అరేబియా క్లబ్ అల్‌నాసర్‌కు మారిన తరువాత రొనాల్డో పారితోషికం మూడేళ్ల కాలానికి 136 మిలియన్ డాలర్లకు పెరిగినట్టు ఫోర్బ్స్ తెలిపింది. పారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు చెందిన మెస్సీ (130మిలియన్ డాలర్లు), కిలియన్ ఎంబాపె (110 మిలియన్ డాలర్లు) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

రాజస్థాన్ X గుజరాత్
జైపూర్- రా.7.30

# రెజ్లర్లు-పోలీసుల మధ్య ఘర్షణ కన్నీటిపర్యంతమైన వినేశ్ ఫొగట్



భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న రెజ్లర్లకు, ఢిల్లీ పోలీసులకు మధ్య అర్ధరాత్రి ఘర్షణ చోటుచేసుకున్నది. తోపులాటలో అధికారులు తమపై దాడి చేశారని, దూషించారని అథ్లెట్లు ఆరోపించారు. జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న రెజ్లర్ల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే సోమనాథ్ భారతి బుధవారం రాత్రి మడత మంచాలు తీసుకొచ్చారు. అయితే వారికి వాటిని ఇచ్చేందుకు పోలీసులు అనుమతించలేదు. అనప్పటికీ వారు ట్రక్కు నుంచి మంచాలు, పరుపులను బయటకు తీయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో రెజ్లర్లు, ఎమ్మెల్యే అనుచరులు.. పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో రెజ్లర్లు బజరంగ్ పునియా, వినేశ్ ఫొగట్ తోపాటు పలువురికి తలపై గాయాలయ్యాయి. ఇలాంటి రోజులు చూడటానికేనా.. తాము పతకాలు సాధించింది అంటూ వినేశ్ ఫొగట్ కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు దురుసుగా ప్రవర్తించడానికి తామేమి నేరస్తులం కాదని మండిపడ్డారు. ఘటనా స్థలంలో మహిళా పోలీసులు ఎందుకులేరని నిలదీశారు. ఓ పోలీసు అధికారి తాగిన మత్తులో దుర్భాషలాడి, తమపై దాడి చేశాడని ఫొగట్ ఆరోపించారు. రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో తాను గెలుచుకున్న నాలుగు పతకాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాని భజరంగ్ పునియా చెప్పారు. దేశానికి పతకాలు అందించిన రెజ్లర్లను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు యావత్ దేశం మద్దతు అవసరముందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఢిల్లీకి రావాలని కోరారు. పోలీసులు తమపై బలప్రయోగం చేస్తున్నారని వెల్లడించారు. మహిళలను దూషించారని ఆరోపించారు. కాగా, ఈ ఘటనలో ఆప్ ఎమ్మెల్యే సోమనాథ్ భారతితో సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారతి అనుమతిలేకుండా మంచాలు తీసుకొచ్చారని, దూకుడుగా ప్రవర్తించారని చెప్పారు. ఘర్షణ అనంతరం జంతర్‌మంతర్ ప్రాంతాన్ని పోలీసులు సీల్ చేశారు.